# వరంగల్ వార్త



వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 6, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి



జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

16లో..

# భయం గుప్పిట్లో మన్యం







- ఎదురుకాల్పుల ఘటనతో ఉలిక్కిపడ్డ మన్యం
- ఎన్‌కౌంటర్లో ఆరుగురు మావోయిస్టుల మృతి
- ఎదురు కాల్పులలో ఇద్దరు పోలీసులకు తీవ్రగాయాలు
- మావోయిస్టు అగ్రనేత లచ్చన్న మృతి
- అడవుల్లో అలజడితో భయాందోళనలో ప్రజలు.
- విస్తృత తనిఖీలు చేపడుతున్న పోలీసు యంత్రాంగం

**ములుగు క్రైం, ప్రభాతవార్త :** ములుగు జిల్లా సరిహద్దు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలం రఘునాధపాలెం అటవీ ప్రాంతంలోని తిరుమల దోనెల గుట్ట ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు ఎదురు కాల్పుల ఘటన ములుగు భద్రాద్రి జిల్లాలలో తీవ్ర కలకలం రేపింది. మన్యంలో మళ్ళీ తుపాకీ గర్జించడంతో భయం గుప్పిట్లో మన్యం వణుకుతోంది. ఎన్కౌంటర్ ఘటనతో మన్యం వాసులు కంటిమీద కునుకు లేకుండా భయబ్రాంతులకు లోనవుతున్నారు. గురువారం ములుగు జిల్లా సరిహద్దులలో ఉన్న కరకగూడెం అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారని పోలీసులకు అందిన సమాచారం మేరకు, గ్రేహౌండ్స్ బలగాలు అడవులను జల్లెడ పట్టాయి. ఈ క్రమంలో రఘునాధపాలెం దోనెల అటవీ ప్రాంతంలో మావోయిస్టు తారసపడ్డారు. పోలీసులకు, మావోయిస్టులకు భీకరంగా ఎదురుకాల్పులు జరిగాయి.

2 లో..

## నింగికెగిసిన విప్లవ ధృవతార



2లో..

- అశ్రునయనాల మధ్య మోవోయిస్టు అగ్రనేత యోసెబు అంత్యక్రియలు
- కన్నీరుపెట్టిన కాజిపేట ప్రాంతం
- టేకుల గూడెంకు తరలివచ్చిన వేలాది మంది ప్రజలు, అమరవీరుల బందుమిత్రుల కమిటి
- ముగిసిన నాలుగు దశాబ్దాల యోసెబు విప్లవ ప్రస్థానం

**హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:** భూమికోసం భుక్తి కోసం తాడిత పీడిత ప్రజల బాగుకోసం సమ సమాజ స్థాపనే ధ్యేయంగా టేకులగూడెంలో పుట్టిన విప్లవ దృవతార నాలుగు దశాబ్ధాల విప్లవ ప్రయాణం నేటితో ముగిసింది.

## భూ బకాసురులు మత్తడివాగును మింగేశారు



2 లో..

- కనుమరుగవుతున్న బంధం చెరువు
- రియల్ ఎస్టేట్ వ్యాపారుల అక్రమ దందా
- గత బీఆర్ఎస్ నాయకుల నిర్వాకం
- బంధం చెరువు బఫర్‌జోన్‌లోనే పలు ప్రైవేట్ ఆసుపత్రులు వెలిశాయి
- కాలువను ఆక్రమించడంతో ఇండ్లను ముంచెత్తిన వరద
- కాపాడాల్సిన అధికారులే చోద్యం చూస్తున్నారా..?

**మహబూబాబాద్, ప్రభాతవార్త:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కురవి గేటు సమీపంలో ఉన్న బంధం చెరువు కట్ట కింది భాగం ఇప్పటికే పూర్తిగా రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలోకి వెళ్లింది. అంతేకాకుండా చెరువు కట్ట మత్తడి పోసే అలుగు ప్రాంతం వాగు పూర్తిగా చదును చేసి ఆ భూమిలో కొంతమంది భూబకాసురులు ప్లాట్లు చేసి విక్రయించారు.




# భయం గుప్పిట్లో మన్యం

మొదటి పేజీ తరువాయి

ఈ ఆకస్మిక సంఘటనతో ములుగు భద్రాద్రి జిల్లాల పోలీస్ యంత్రాంగం అప్రమత్తమైనట్టు వినికిడి ములుగు భద్రాద్రి జిల్లాలలో మావోయిస్టుల ఉనికి గతంలో ఎక్కువ ఉండేది. గత కొంతకాలంగా ఎటువంటి అలజడి లేకుండా ప్రశాంతంగా ఉన్న మన్యం ఈ ఎదురు కాల్పుల ఘటనతో ఒక్కసారిగా మళ్ళీ రాష్ట్రవ్యాప్తంగా వార్తల్లో నిలిచింది. రెండు రోజుల తేడాతో జరిగిన రెండు భారీ ఎన్కౌంటర్లతో మావోయిస్టులకు తెలంగాణలో కోలుకోలేని దెబ్బతగిలింది. తెలంగాణలో తిరిగి పుంజుకుని పట్టు సాదించేందుకు ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామారాజు డివిజనల్ కమిటీ లచ్చన్న దళం సంచరిస్తున్నట్లు తెలంగాణ స్పెషల్ పోలీసులకు నెల రోజుల క్రితమే సమాచారం అందినట్లు తెలుస్తుంది. ఛత్తీస్ ఘడ్ దండకారణ్యం నుంచి తెలంగాణలోకి ప్రవేశించిన లచ్చన్న దళం ఆచూకీ కోసం నెలరోజులుగా పోలీసులు కసరత్తు చేసి ఆచూకీ కనుగొన్నారని సమాచారం. తీవ్ర వర్షాలు వరదల నేపథ్యంలో అడవిలోనే చిక్కుకున్న దళం ఛత్తీస్ ఘడ్‌లోని దండకారణ్యానికి వెళ్లే మార్గం లేకపోవడంతో కరకగూడెం ప్రాంతంలో తల దాచుకున్నట్లు సమాచారం. ఈ ఎదురుకాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు మృతి చెందారు. వీరిలో మావోయిస్టు అగ్రనేత, మణుగూరు ఏరియా కార్యదర్శి లచ్చన్న దంపతులు ఉన్నారు. ఆరుగూరిలో నలుగురు పురుషులు, ఇద్దరు మహిళలు ఉన్నారు. అందరిపై భారీగా రివార్డులు ఉన్నాయి. ఘటనా స్థలం నుంచి ఏకే 47 ఆయుధాలు 2, ఎస్ఎల్ఆర్ 1, 303 రైఫిల్ 1, పిస్టల్ 1, మ్యాగ్జిన్తో పాటు లైవ్ రౌండ్లు, కిట్ బ్యాగులు, ఇతర సామాగ్రిని ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. అయితే, స్పెషల్ పార్టీ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు ఈ ఎన్‌కౌంటర్ జరిగినట్లు తెలుస్తున్నది. ఎదురు కాల్పుల్లో ఇద్దరు పోలీసులకు గాయాలు కాగా వారిని భద్రాచలం ఏరియా ఆస్పత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. సరిహద్దు ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల ఘటనతో ములుగు జిల్లా పోలీసులు విస్తృత వాహనాల తనిఖీలు చేపట్టి, అనుమానితులను ప్రశ్నిస్తున్నారు.

# నింగికెగిసిన విప్లవ ధృవతార



మొదటి పేజీ తరువాయి

హన్మకొండ జిల్లా కాజిపేట మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన మాచర్ల యోసెబు అలియాస్ రణదేవ్‌దాదా, జగన్ 1980 సంవత్సరంలో నాటి పీపుల్స్‌వార్ పార్టీ నేటి మావోయిస్టు పార్టీలో పోరుబాటను ఎంచుకొని దొరల భూస్వాముల పెత్తందారి విధానానికి వ్యతిరేకంగా అటవిబాట పట్టిన యోసెబు దళకమాండర్ స్థాయి నుంచి అంచెలంచెలుగా ఎదిగిన యోసెబు నాలుగు దశాబ్ధాల పాటు మావోయిస్టు విప్లవ ఉద్యమంలో అలుపెరగని ప్రయాణం సాధించి మంగళవారం ఛత్తీస్‌గడ్‌లోని దంతెవాడలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో అమరత్వం పొందిన విషయం విధితమే. కాగా గురువారం ఉదయం ఛత్తీస్‌గడ్ పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పచెప్పగా గురువారం పోరుగల్లు అయిన ఓరుగల్లు కాజిపేట మండలంలోని పలు ప్రాంతాల నుండి తండోపతండాలుగా వేలాది మంది విప్లవ వీరుని కడచూపు కోసం టేకులగూడెం తరలివచ్చారు. అమరవీరుల బందుమిత్ర కమిటీ ఆధ్వర్యంలో బందువులు, చిన్ననాటి స్నేహితులు విప్లవ సానుభూతి పరులు అనేక వర్గాల ప్రజలు యోసెబు అంతిమయాత్రలో పాల్గొని విప్లవగీతాలు ఆలపిస్తూ అంతిమయాత్రలో వేలాదిమంది ప్రజలు పాల్గొనగా బందుమిత్రుల కమిటీ ఆధ్వర్యంలో మొదటగా యోసెబు మృత దేహంపై ఎర్రజెండా కప్పి బూటకపు ఎన్‌కౌంటర్లు ఆపాలని, ఇవన్ని ప్రభుత్వ హత్యలేనని నినాదిస్తూ విప్లవ వీరుడు యోసేబుకు నివాళ్లర్పించారు. వేలాది మంది తండోపత తండాలుగా తరలివచ్చిన జనాల మధ్య గంటల తరబడి గ్రామంలో కామ్రేడ్ యోసెబు అలియాస్ జగన్, రణదేవ్‌దాదా అంతిమయాత్ర కొనసాగింది. యోసెబు కూతుళ్ళు, కుమారుడు, గ్రామమంతా దు:ఖసాగరంలో మునిగింది. 40 సంవత్సరాల క్రితం అటవి బాట పట్టిన మాచర్ల యోసెబు ఒక్క రోజు కూడా తన గ్రామానికి తిరిగి రాలేదని మాట తప్పని మడమ తిప్పని విప్లవ యోదునిగా తాను ఎంచుకున్న విప్లవబాటలోనే అమరత్వం పొందాడని చిన్ననాటి స్నేహితులు, బందువులు గుర్తు చేసుకొని విలపించారు. నాడు పెద్ద చదువులు చదవకపోయినా టేకులగూడెంలో ఐదవ తరగతి వరకు చదువుకొని ధర్మసాగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో 7వ తరగతి చదువుకున్నాడని నాటి పీపుల్స్ వార్ పార్టీలో ఆకర్షితుడై మొదటా రైతు కూలీ సంఘం నేతగా ఎదిగి కొద్దికాలం టేకులగూడెంలో దొరల వద్ద పాలేరుగా పనిచేశాడని, నాడు భూస్వాములు, ధనవంతులకు వ్యతిరేకంగా విప్లవబాట పట్టిన మావోయిస్టు అగ్రనేత మాచర్ల యోసెబు కేంద్ర కమిటీ సభ్యునిగా మహారాష్ట్ర ఛత్తీస్‌గడ్ బార్డర్ మిటరీ కమెండర్‌గా, కేంద్ర మిలటరి ఇంచార్జిగా అంచెలంచెలుగా ఎదిగిన మావోయిస్టు అగ్రనేత మృతి విప్లవోద్యమానికి తీరని లోటని బందుమిత్రుల కమిటీ సభ్యులు యోసెబు ఉద్యమ ప్రస్థావాన్ని గుర్తు చేసుకున్నారు. ఛత్తీస్‌గడ్ రాష్ట్రం దంతెవాడలో జరిగిన ఎన్‌కౌంటర్ బూటకమని అరెస్టు చేసే అవకాశం ఉన్నా ఏకపక్షంగా కాల్పులు జరిపి ఎన్‌కౌంటర్‌గా సృష్టిస్తున్నారని, విప్లవ సానుభూతి పరులు, బందుమిత్రుల కమిటీ చర్చించుకోవడం గమనార్హం. మహారాష్ట్ర ఛత్తీస్‌గడ్ బార్డర్ ఇంచార్జిగా రెండు రాష్ట్రాల మిలటరీ బాద్యునిగా, కేంద్రకమిటీ సభ్యులుగా విప్లవోద్యమంలో అలుపెరగని పోరాటం చేసి నేడు నింగికెగిసిన విప్లవ ధృవతార అని యోసెబు ఉద్యమ ప్రస్థానాన్ని పలువురు కొనియాడారు. గురువారం ఉదయం నుండే టేకులగూడెం గ్రామమంతా జనసంద్రమైంది. కుటుంబ సభ్యులు, బందువులంతా కన్నీరు మున్నీరయ్యారు.















# భూ భకాసురులు మత్తడివాగును మింగేశారు

మొదటి పేజీ తరువాయి

బంధం చెరువు బఫర్‌జోన్‌లో ఉన్న స్థలంలో పలువురు ప్రైవేట్ ఆసుపత్రులను నెలకొల్పారు. దీంతో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు వెళ్లడానికి కాలువ లేకపోవడంతో వరద నీరంతా రోడ్డుపై చేరి చుట్టూప్రక్కల ఉన్న రోడ్డును కోసేయడంతో రోడ్డుపై ఉన్న చిరువ్యాపారస్థుల దుకాణాలు నెలమట్టం అయ్యాయి. బంధం చెరువు సమీపంలో నిత్యం ప్రజాప్రతినిధులు, అధికారులు వెళ్లే ప్రాంతంలో మత్తడి వాగు కబ్జాకు గురైన అధికారులకు కనబడకపోవటం వెనుక కారణం ఏముందోనని ఆ ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మహబూబాబాద్ జిల్లా నడిబొడ్డున కోట్లాది విలువ చేసే చెరువు భూములను పట్టపగలే ఆక్రమించుకొని చదును చేసినప్పటికీ అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకోలేదని నూతన కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా అధికారులు బంధంచెరువు అన్యాక్రాంతం కాకుండా దృష్టి పెట్టి ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు. ప్రభుత్వ జీవో ప్రకారం చెరువులు, కుంటల ప్రాంతాలలో కట్టలు, మత్తడిలు ప్రాంతాలలో ఉన్న భూములకు కనీసం 10ఫీట్ల దూరంలో ప్లాట్లు చేసుకోవాలి అలాంటి నిబంధనలు ఏమి లేకుండా ఇష్టారాజ్యంగా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడ్డవారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇలాంటి భూములపై ఎవరి వాటా వారిదే అనే విధంగా ప్రభుత్వాధికారులు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. అంతేగాకుండా రాజకీయ అండదండలతో నిజాం చెరువు ప్రాంతాన్ని కూడా కబ్జాచేసి పలు ప్రైవేట్ కాలేజిలు, ఇండ్లు నెలకొన్నాయని ఆ ప్రాంత వాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖాధికారులు కళ్లు తెరచి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేతిలో కబ్జాకు గురైన చెరువు భూములను కాపాడాలని పలువురు కోరుతున్నారు. జిల్లాకేంద్రంలోని చెరువుల పరిసర ప్రాంతాలను భూబకాసురులు కబ్జాలు చేయడంతో ఇటీవల కురిసిన వర్షాలకు వరదనీరంతా మున్సిపాలిటి పరిధిలోని పలు ఇండ్లలోకి, రోడ్లపైకి నీరు చేరడంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ గడుపాల్సిన దుస్థితి నెలకొందని పట్టణవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే జిల్లా కేంద్రంలో ఉన్న చెరువులన్నింటిపై సర్వే చేసి బఫర్‌జోన్‌లో ఉన్న కట్టడాలను, నాళాలపై ఉన్న కట్టడాలను తొలగించి ప్రభుత్వభూములను రక్షించాలని పలువురు కోరుతున్నారు. వరద బాధితుల పరామర్శకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మహబూబాబాద్‌కు వచ్చిన సందర్భంలో మానుకోట పట్టణంలో పలు చెరువులు, కుంటలు ఆక్రమణకు గురైయ్యాయని ఆరోపణలు వచ్చాయని తక్షణమే ఆక్రమణకు గురైన భూములను సర్వే చేసి ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లా అధికారులు చెరువుల భూములను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**రఘునాథపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్‌క్లబ్ ఆధ్వరనయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షుడు లయన్ కందుల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను సత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లబ్ పూర్వ అధ్యక్షులు శంకర్ రెడ్డి, లక్ష్మణ్, క్లబ్ కార్యదర్శి కరీంకొండ ప్రదీప్, కోశాధికారి కోళ్ల రాజుగౌడ్, కడారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల, కళాశాలలో డిప్యూటీ కలెక్టర్ సంధ్యారాణి సందర్శన

**రాయపర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

రాయపర్తి మండల కేంద్రంలోని గురుకుల పాఠశాల, కళాశాలను మాజీ ఎమ్మెల్యే సందర్శించి పిల్లలక భోజనం బాగోలేదని, టాయిలెట్స్ అస్తవ్యస్థంగా ఉందని చెప్పడంతో అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి గురువారం సందర్శించారు. వంట గది, స్టోర్ రూం, పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి ఇబ్బందులు అడిగి తెలుసున్నారు. పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలని, మోనూ కార్డు ప్రకారం పెడుతున్నారని అని ఆరా తీశారు. మోనూలో ఎలాంటి మార్పులు వచ్చినా కంట్రాక్టర్‌కు మెమో జారీ చేస్తామని హెచ్చరించారు. హాస్టల్‌లో డస్ట్‌బిన్ సరిగా లేవని ప్రిన్సిపాల్ ను అడిగారు. పిల్లలకు సాయంత్రం స్నాక్స్ చిక్కిస్ ఇస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తాగునీటి ఇబ్బందిగా ఉందని పిల్లలు తెలిపారు. ఆర్ఓ వాటర్ ప్లాంట్ పాడు అయిందని, బోరు వాటర్ నార్మల్‌గా శుద్ధి చేసి తాగుతున్నారని తెలిపారు. స్టోర్ రూంలో వస్తువుల ఎక్స్‌ఫైర్ డేట్ చూసుకోవాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి పిల్లల మధ్యనే భోజనం చేసి వారి మంచి చెడు తెలుసున్నారు. ప్రిన్సిపాల్ రూంలో పిల్లల హాజరు పట్టికను పరిశీలించారు. నాణ్యమైన కూరగాయలు, కోడిగుడ్లు పెట్టాలని, నాసిరకం తీసుకొస్తే మెమో జారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ కిషన్, ఆర్ఐ, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్




భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త

గంజాయి రవాణ చేస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు తెలిపారు. గురువారం పట్టణంలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండల పరిధిలోని రవినగర్ గ్రామంలో సీఐ డి మల్లేష్ పర్యవేక్షణలో గణపురం ఎస్ఐ ఆర్ అశోక్ తన సిబ్బందితో వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమానస్పదంగా ఆటోను ఆపి వెతకగా డ్రైవర్ కుర్చున్న సీటు కింద పసుపు రంగు రెండు కవర్లు దాదాపు రెండు కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి రవాణ విషయంలో దాసరి రాములు, మిట్టపల్లి నిశాంత్‌లపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి డిమాండ్‌కు పంపినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా డీఎస్పీ సంపత్‌రావు మాట్లాడుతూ నిందితులు ఇద్దరు జల్సాలకు అలవాటు పడి గంజాయి అలవాటు ఉన్నవారికి ఎక్కువ ధరలకు అమ్ముకుంటున్నారని, అలా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తున్నట్లు విచారణలో ఒప్పుకున్నారన్నారు. గంజాయి నియంత్రణకు ప్రజలు సహకరించాలని, పూర్తి స్థాయిలో నియంత్రించుటకు పోలీస్ యంత్రాంగం కష్టపడుతుం దన్నారు. గంజాయి విషయంలో ఏ సమాచారం ఉన్నా డయల్ 100 ద్వారా సమాచారం అందించాలన్నారు. గంజాయి పట్టుకోవటంలో ఉత్తమ విధులు నిర్వహించిన చిట్యాల సీఐ మల్లేష్, ఎస్ఐ అశోక్, సిబ్బంది రాజు, సందీప్, నేతాజి, శ్రీనివాసులు, యాకేష్‌లను డీఎస్పీ సంపత్‌రావు ప్రత్యేకంగా అభినందించారు.

## ఆచార్య డిగ్రీ కళాశాలలో గురుపుజోత్సవ వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆచార్య డిగ్రీ కళాశాలలో గురుపూజోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ జీజుల సాగర్‌ను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

**-గీతాంజలిలో....:**గీతాంజలి డీజీ స్కూల్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కొత్తపల్లి ప్రవీణ్, గిరిగాని రాహుల్, గూడూరు ప్రవీణ్, సౌజన్యలను విద్యార్థులు సన్మానించారు. ఈ సందర్భంగా గీతాంజలి డీజీ స్కూల్, శివాజీ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి వరద బాధితులకు రూ.65900 సహాయాన్ని సీఎం సహాయనిధికి అందించారు.

**-గురిజాల హైస్కూల్‌లో....:**గురుపూజోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని మండలంలోని గురిజాల ప్రభుత్వ హైస్కూల్‌లో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు రాంచందర్‌రావుతో పాటు ఉపాధ్యాయులను విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.అర్పిత, చంద్రశేఖర్, సాగర్, చంద్రకళ, ఎండి.రాయబోస్, ఎం.నాగరాణి, బి.రవికుమార్, బి.రవీందర్, రమేష్‌లతో పాటు అమ్మ ఆదర్శపాఠశాల అధ్యక్షురాలు ఎడ. సరిత, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గాదె సాంబయ్యలు పాల్గొన్నారు.

**-బాలాజీ పాఠశాలలో....:** మహేశ్వరం శివాజీ బాలాజీ డీజీ స్కూల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరిహరన్, నారాయణ, ఏవో సురేష్‌లతో పాటు అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు.

**నల్లబెల్లిలో....:**మండలంలోని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో గురుపూజోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విద్యార్థులు తమ గురువులను ఘనంగా సన్మానించడంతో పాటు తల్లిదండ్రులు తమకు జన్మనిస్తే ఉపాధ్యాయులు సమాజంలోని ఉన్నత హోదాలు కల్పించే విధంగా గురువులు తీర్చిదిద్దుతారని వారు గుర్తు చేశారు. మొత్తంగా మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో మాజీ ఉప రాష్ట్రపతి డా.సర్వేపల్లి రాధకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఆ మహానుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.

## పిడుగు పడ్డ బాధితులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు

**-బక్కి అశోక్**

నెక్కొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నెక్కొండ మండలం బంజరుపల్లి గ్రామ శివారు ధర్మతండాలో నిన్న కురిసిన భారీ వర్షంతో పాటు పిడుగు పడగా తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూక్య తిరునాల్ భూక్య బాలు గారాల ఇండ్లు పాక్షికంగా ధ్వంసమయ్యాయి. అదేవిధంగా ఇంట్లోని ఫ్రిడ్జ్, వాషింగ్ మిషన్, ఫ్యాన్లు, ఇతరాత్ర సామాన్లు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎర్ర రాజుతో కలిసి ఇంటిని సందర్శించి వారిని పరామర్శించి తహసీల్దార్‌తో మాట్లాడి వారికి తక్షణ సాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎండీ సర్వర్, ఎరుకల రాజు, కద్దూరి రవి, పొన్నాల నాగరాజు, బోడా రమేష్, భూక్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యాధులు పొంచి ఉన్నాయి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నెక్కొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



భారీ వర్షాలు క్రమంగా తగ్గుముఖం పడుతుండడంతో అంటు వ్యాధులు పభలే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి డాక్టర్ అర్చన అన్నారు. మండలంలోని చెరువు ముందరి తండా గ్రామ శివారు మర్లబోడు తండాలో ఓ గర్భిణీ స్త్రీ వరంగల్‌లోని సీకేంఎ ఆసుపత్రికి వెళ్లగా పరీక్షల అనంతరం డెంగ్యూ వ్యాధి నిర్ధారణ జరిగింది. దీంతో జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు అలంకానిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో తండాలో గురువారం దోమల మందు పిచికారి చేసి వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి తెలిపారు. అలాగే ఫివర్ సర్వే నిర్వహించి మందులు పంపిణి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ ప్రజలు ఏమాత్రం అనారోగ్యానికి గురైన వెంటనే ఆసుపత్రులకు రావాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. అలాగే కాచి వడపోసిన నీటిని తాగడం మంచిదన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమాదేవి, సిబ్బంది పద్మ, ప్రవళిక, పంచాయతీ కార్యదర్శి సురేష్, ఆశా కార్యకర్తలు అరుణ, కళ్యాణి, గ్రామపంచాయతీ సిబ్బంది సంతోష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత తేజస్వినికి అభినందనలు

నెక్కొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో తెలుగు బాషా పండితులుగా పనిచేస్తున్న అనుముల తేజస్విని జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న సందర్భంగా పలువురు అభినందించారు. నెక్కొండకు చెందిన అనుముల తేజస్విని,జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం హర్షనీయమన్నారు. 13 సంవత్సరాలుగా తెలుగు బాషా పండితులుగా విద్యార్థులకు సేవలు అందిస్తూ పలు సాహితి, సాంస్కృతిక కార్యక్రమాలలో జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులు ప్రతిభ చాటి బహుమతులు అందుకునేలా ప్రోత్సహించారన్నారు. జిల్లా కలెక్టర్ సత్యశారద, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో జ్ఞానేశ్వర్, చేతుల మీదుగా తేజస్విని అవార్డు అందుకోగా అకాడమిక్ మానిటరింగ్ అధికారి, సుజన్‌తేజ, జీసీడివో ఫ్లోరెన్స్, పీఆర్టీయు జిల్లా అద్యక్షులు రవీందర్‌రెడ్డి, డిసిఈబి సెక్రటరి కృష్ణమూర్తి, వినయోగదారుల సమన్వయ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూరుగుపల్లి శ్రవణ్‌కుమార్, నెక్కొండ ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు బివిఎన్ శాస్త్రీ తదితరులు అభినందించారు.



## నేరాలు-దారుణాలు

## మనస్థాపంలో వృద్ధుడు ఆత్మహత్య

నల్లబెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మనస్థాపంతో ఓ వృద్ధుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని ఒల్లెనర్సయ్యపల్లి గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసుల కథనం ప్రకారం ఒల్లె నర్సయ్యపల్లి గ్రామానికి చెందిన చిట్యాల రాంచందర్‌రెడ్డి(70) అతని భార్య 15 సంవత్సరాల క్రితం గుండెపోటుతో మృతిచెందగా అప్పటి నుండి తరుచు భార్య చనిపోయిన బాదలో కొనసాగే వాగు. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల క్రితం తన కుమారుడు ఉపేందర్‌రెడ్డి ఇంటి ముందు రేకుల షెడ్డులో ఉన్నటువంటి గుర్తు తెలియని క్రిమీసంహారక మందును మనస్థాపం చెందిన సేవించాడు. ఇది గమణించిన కుటుంబ సభ్యులు, గ్రామస్తుల సహకారంతో వరంగల్ ఆసుపత్రికి తరళించారు. చికిత్స పొందుతూ ఎంజిఎం ఆసుపత్రిలో రాంచంర్‌రెడ్డి గురువారం మృతిచెందారు. మృతుని కుమారుడు ఉపేందర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ ప్రశాంత్ బాబు పేర్కొన్నారు.

## శానిటేషన్ పనులు పరిశీలన

దుగ్గొండి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని రేబల్లె గ్రామంలో గురువారం శానిటేషన్ పనులను ఎంపిడివో డాక్టర్ అరుందతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ వర్షాకాలంలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుద్ధ్య పనులపై దృష్టిపెట్టాలన్నారు. డ్రైనేజీ కాల్వలను పరిశుభ్రం చేయాలన్నారు. తడిచెత్తా, పొడిచెత్త ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. సీజనల్ వ్యాదులు ప్రభలకుండా వైద్య సిబ్బంది ప్రజలకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. కాగా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. మధ్యాహ్న భోజనం మెనూప్రకారం చేయాలన్నారు. గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు బయటికి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పలువురు ఉపాధ్యాయులకు ఉత్తమ అవార్డులు

చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

చెన్నారావుపేట మండలంలోని పలువురు ఉపాధ్యాయులు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ మేరకు డా.సర్వేపల్లి రాదకృష్ణ జయంతి వేడుకలను పురస్కరించుకొని చెన్నారావుపేటలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. అలాగే మండలంలోని ఉప్పరపల్లి జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయురాలు కొండి మాధవి, కస్తూర్బాగాంధీ గురుకులం ఉపాధ్యాయురాలు అనుముల తేజస్విని, అమీనాబాద్ మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు భూమ రాజేందర్, శ్రీరాముల రవిశంకర్‌లు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. వీరంతా వరంగల్‌లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ సత్యశారదాదేవి, అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, డీఈవో జ్ఞానేశ్వర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఉత్తమ అవార్డు అందుకోవడం పట్ల ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు వారిని అభినందించారు.



# ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చిన ఘనత మంత్రి శ్రీధర్‌బాబుదే

**-బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్**

*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

అత్యంత వెనుకబడిన మంథని నియోజకవర్గాన్ని ఎడ్యూకేషన్ హబ్‌గా మార్చిన ఘనత మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకే దక్కుతుందని బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ గురువారం ప్రకటనలో పేర్కొన్నారు. 2018వ సంవత్సరంలో కాటారం మండలానికి మంజూరైన మహత్మ జ్యోతిబాపులే బిసీ గురుకుల పాఠశాలను నాయకులు, అధికారుల నిర్లక్ష్యంతో సరైన వసతులు ఉన్న భవనం లేదన్న కారణంతో పెద్దపల్లి జిల్లా వెంకటాపూర్‌లో 2019సంవత్సరంలో ప్రారంభించారని, గత సంవత్సరం నుండి పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేయడంతో అధికారులు బిసీ గురుకుల పాఠశాలను రామగుండానికి తరలించేందుకు ప్రయత్నించగా మంత్రి శ్రీధర్‌బాబు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి బిసీ గురుకుల పాఠశాలను కాటారం మండలకేంద్రానికి తరలించాలని ఆదేశించగా మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశానుసారం అధికారులు కాటారం మండలకేంద్రంలో ప్రయివేటు విద్యాసంస్థలు నడిపిన భవనాన్ని అద్దె ప్రాతిపదికగా తీసుకొని బిసీ గురుకుల పాఠశాలను కొనసాగించేందుకు చర్యలు తీసుకొని 165మంది విద్యార్థులతో పాఠశాలను ప్రారంభించడం జరిగిందన్నారు. రామగుండం నియోజకవర్గానికి తరలిపోవాల్సిన బిసీ గురుకుల పాఠశాలను మంత్రి శ్రీధర్‌బాబు చొరవతో కాటారం మండలకేంద్రానికి రావడం



శుభ పరిణామమని అన్నారు. అలాగే మంత్రి శ్రీధర్‌బాబు కృషితో మంథనిలో జేఎన్‌టియు విశ్వవిద్యాలయం, కాటారంలో పాలిటెక్నిక్ కాలేజ్, ఐటిఐ కాలేజీ, గురుకుల పాఠశాలలు, కస్తూరిభా విద్యాలయం, గంగారంలో మోడల్ స్కూల్, మహముత్తారం మండలం యామన్‌పల్లిలో కస్తూరిభా విద్యాలయం, మహదేవపూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కలశాల, ఇంటర్ ఒకేషనల్ కళశాల స్థాపించబడి మంథని నియోజకవర్గం ఎడ్యూకేషన్ హబ్‌గా విరాజిల్లుతుందంటే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేసిన కృషి కారణమని, వారికి మంథని నియోజకవర్గ ప్రజలు రుణపడి ఉంటారని బిసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పంతకాని శ్రీనివాస్ పేర్కొన్నారు.

# ఎక్కడ పని చేసినా కోటగుళ్లతో ప్రత్యేక అనుబంధం ఉంటుంది

**-నార్కోటిక్ బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య**

**-కోటగుళ్లలో ప్రత్యేక పూజలు**

*గణపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



వృత్తీరీత్యా ఎక్కడ పనిచేసిన శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళతో ప్రత్యేక అనుబంధం ఉంటుందని హైదరాబాద్ నార్కోటికన బ్యూరో ఎస్పీ పోతరాజు సాయి చైతన్య అన్నారు. గురువారం ఆయనతో పాటు హైకోర్టు అడ్వకేట్ కశ్యప్ కోటగుళ్ళను సందర్శించి నందీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాధరంగా ఆహ్వానించారు. అనంతరం స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించి పట్టువస్త్రాలను సమర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కోటగుళ్లతో తమకు ప్రత్యేక అనుబంధం ఉందని, వృత్తిరీత్యా ఎక్కడ పనిచేసిన స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా కోటగుళ్ల గోశాల గోమాతలకు పండ్లను అందజేశారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో సాయి చైతన్య, కశ్యప్‌లను శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అర్చకులు నాగరాజు వారికి ఆశీర్వచనలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

# విజ్ఞానాన్ని అందించేవారే గురువులు

**-జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి**

*చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

ఆది గురువులు తల్లిదండ్రులు అయితే విజ్ఞానాన్ని అందించే గురువే ఉపాధ్యాయులు అని ప్రభుత్వ జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా కళశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలకు గురువారం ఘనంగా నిర్వహించారు. లెక్చరర్‌లను, నాన్ టీచింగ్ సిబ్బందిని విద్యార్థులు శాలువాలతో సన్మానించి, స్వీట్లు అందజేశారు. అలాగే మండలకేంరదంలోని కాకతీయ హైస్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జూనియర్ కళశాల ప్రిన్సిపాల్ శ్రీదేవి, పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్ లెక్చరర్‌లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# కళ్యాణలక్ష్మీ పథకం నిరుపేదలకు వరం

*చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



కళ్యాణలక్ష్మీ పథకం ఆడపడుచులు ఉన్న నిరుపేదలకు వరంలాంటిదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలకేంద్రంలోని రైతువేదికలో గురువారం కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మండలంలో సుమారు 20లబ్దిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తుందని తెలిపారు. 6గ్యారంటీల పథకాలలో అమలులో భాగంగా ఉచిత బస్సు సౌకర్యం, వడ్డీలేకుండా డ్వాక్రా రుణాల పంపిణీ, సబ్సిడీపై గ్యాస్ సిలీండర్లను అందించి ఆదుకోవడం జరుగుత్తుని పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ ఛైర్‌ఫర్సన్ గుమ్మడి శ్రీదేవి-సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రశాన కార్యదర్శి ముకిరాల మధు వంశీకృష్ణ, మాజీ జడ్పీటీసీ ఒరం సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, జిల్లా, మండల నాయకులు చందర్, రాజ కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, లక్ష్మయ్య, మార్కండేయ, రాజమౌళి, కుమార్, రత్నాకర్ రెడ్డి, రవీందర్, రవి, నాయకులు, కార్యకర్తలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# గురువులపైనే గురుతర బాధ్యత

**అప్పలరావుపేటలో ఘనంగా గురుపూజోత్సవం**

*నెక్కొండ, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



సమాజానికి దిశ దశ నిర్దేశం చేసే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని నెక్కొండ మండల అప్పలరావుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్ అన్నారు. అప్పలరావుపేట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం భారత తొలి ఉపరాష్ట్రపతి సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ప్రదానోపాధ్యాయులు మాట్లాడుతూ అంఖితభావంతో విధులు నిర్వహించి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునరంకితం కావాలని కోరారు. విద్యార్థులు సాధించిన విజయాల ప్రాతిపదికనే ఉపాధ్యాయుల సామార్థ్యాలను అంచనా వేయడం జరుగుతుందని విలువలతో కూడిన ఉత్తమ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ బృందాన్ని విద్యార్థులు పూలమాలలు, శాలువాలతో సత్కరించి చిరు కానుకలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రావణ్‌కుమార్, రవీంద్రనాథ్, గీత, యాకయ్య, భూలక్ష్మి, వెంకట్రాజం, దయాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హార్‌రావు, మహముత్తారం**

# ఎస్ఎస్‌విఎంలో ఘనంగా టీచర్స్‌డే సెలబ్రేషన్స్

*మహదేవపూర్(కాటారం), సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని సూరారం గ్రామంలోని ఎస్ఎస్‌విఎం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో గురువారం టీచర్స్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తమకు నచ్చిన టీచర్స్‌కు పూలమాలలు వేసి సత్కరించారు. అభిమానంతో పూలాభిషేకం చేసి పాదాభివందనం చేశారు. పాఠశాల కరస్పాండెంట్ సుభాష్ చంద్రబోస్ టీచర్స్‌కు పూలగుత్తులు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులను తీర్చిదిద్దే క్రమంలో వారికి వెలుగును పంచుతూ తాము కరిగిపోయే వారే గురువులని అభివర్ణించారు. విద్యార్థులకు సమాజం పట్ల దేశం పట్ల గౌరవాన్ని పెంపొందించి వారి అభివృద్ధిని ఎల్లవేళలా కాంక్షించేది కేవలం గురువులు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం శ్రీలత, టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పుట్ట మధు పరామర్శ

*కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



కాటారం మండలంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ గురువారం పరామర్శించారు. గంగాపురి గ్రామంలో గోనె పద్మ సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబ సభ్యులను పరమార్శించారు. వీరాపూర్ గ్రామంలో గుంటి చిన్న మల్లయ్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. విలాసాగర్ గ్రామంలో పెండ్యాల రజిత, పప్పుల డేవిడ్‌లు అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించారు. ఇటీవలే మృతి చెందిన కనుగంటి వెంకటేశ్వర రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షులు రామిళ్ల కిరణ్, మాజీ ఎంపిటీసీ బాసాని రవి, ఎస్టీసెల్ అధ్యక్షులు తైనేని సతీష్, మాజీ యూత్ అధ్యక్షులు నరివెద్ది శ్రీనివాస్, విలాసాగర్ అధ్యక్షులు కందికొండ రాజు, మునమంద మధూకర్, దామెరకుంట, శంకరాంపల్లి గ్రామశాఖ అధ్యక్షులు శంకర్, జాగిరి మహేష్, వీరాపూర్ గ్రామ సీనీయర్ నాయకులు నరేందర్, ఆత్కూరి శంకర్ ఉన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ సన్మానం

*కాటారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో జిల్లాలోని పలువురు ఉపాధ్యాయులకు జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా కాటారంకు చెందిన సువిద్య పాఠశాల కరస్పాండెంట్ కొట్టె శ్రీశైలం జిల్లా కలెక్టర్ రాహూల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా మెమంటో, ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# అజారా హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



వైద్యుల నిర్లక్ష్యంతో మహిళా మృతికి కారణమైన అజార హాస్పిటల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. హనుమకొండ, ములుగు రోడ్డులోని అజార హాస్పిటల్‌లో మహిళా మృతికికి కారణమైన అజర యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ హాస్పిటల్‌కి వచ్చే రోగులను దోచుకోవడమే హాస్పిటల్ లక్ష్యంగా పనిచేస్తుందని, ప్రజల ప్రాణాలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుందని, ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ దోచుకుంటున్నారని విమర్శించారు. శాయంపేట మండలం ప్రగతిసింగారం గ్రామానికి చెందిన చిలకల రమ సోమవారం హాస్పిటల్లో అడ్మిన్ కాగా ఈరోజు ఉదయం అనారోగ్యంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న హాస్పిటల్లో వైద్యులు లేకపోవడం వల్లే మృతిచెందిందని, వైద్యుల నిర్లక్ష్యం వల్లే ప్రాణాలు కోల్పోయిందని తిరుపతి ఆరోపించారు. గతంలో అనేక సంఘటనలు ఇలాంటివి జరిగినా, ప్రభుత్వము జిల్లా వైద్యాధికారులు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం విడ్డూరంగా ఉందని, హాస్పిటల్ యాజమాన్యానికి మనుషుల ప్రాణాలు, అంటేలేక్కలేకుండా పోయిందని, వైద్యం పేరుతో కనీస నిబంధనలు పాటించకుండా లక్షలాది రూపాయలు వసూలు చేస్తూ ప్రజలను దోచుకుంటున్న అజార హాస్పిటల్‌పై చర్యలు తీసుకోవాలని, మహిళా మృతిపై విచారణ చేపట్టి నిర్లక్ష్యం వహించిన వారిపై చర్యలు తీసుకోవాలని తిరుపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, నాయకులు రాజేందర్, కుమార్, రాజేష్, మహేష్, ప్రశాంత్, ప్రవీణ్, ప్రజా సంఘాల నాయకులు చిలుకల కొమురయ్య, బంధువులు పాల్గొన్నారు.




## పునీత మదర్ థెరిసా వర్ధంతి వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని

ప్రభాతవార్త- సుబేదారి:



కాజీపేట ఫాతిమానగర్ పారీష్ కౌన్సిల్, మథర్ థెరిసా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పునీత మాథర్ థెరిసా 27వ వర్ధంతి, 8వ పునీత పట్ట వేడుల్లో ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వరంగల్ పీఠాధిపతి మహాపూజ్య డా.ఉడుముల బాలలు పాల్గొని నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ ఎన్నివేల కోట్లు ఉన్న సమాజ సేవ చేసే తత్వం లేకుంటే బ్రతికిన వృదానే, మథర్ థెరిసా లాంటి మహోన్నతమైన మాతృమూర్తి కదలాడిన నేలపై మనలో మార్పు రాకుంటే వృదా అని భావిస్తున్న భవిష్యత్ తరాలకు హింస మార్గాలలో వెళ్లకుండా చూడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మథర్ థెరిస్సా ఎంచుకున్న మార్గంలో రాభోవు తరాలు నడవాలని కోరుకున్నారు. మథర్ థెసిస్సా సేవ, జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాల్లో ప్రచరణ చేసి విద్యార్థులకు బాల్య దశలోనే అభ్యసించేలా చేయాలని కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గురువులు, మఠకన్యాలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

## సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం

**-వరంగల్ ఎంపి డా.కడియం కావ్య**

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



సమాజ ప్రగతిలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో హనుమకొండ జిల్లా పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం, ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాదాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన గురుపూజోత్సవ కార్యక్రమాన్ని ఎంపీ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ, పరకాల, వర్ధన్నపేట, ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్.నాగరాజు, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య జ్యోతి ప్రజ్వలన చేసి డాక్టర్ సర్వేపల్లి రాదకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే తాము చదువు చెప్పిన విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకుంటే గురువులు ఎంతో సంతోషపపడతారని పేర్కొన్నారు. ప్రతి విజేత కూడా తన విజయానికి కారణం గురువులే అని చెబుతుంటారని అన్నారు. విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను మరింత మెరుగు పరిచే విధంగా గువులు తోడ్పాటునందించి ఉన్నత స్థాయికి చేరడంలో కృషి చేస్తారన్నారు. కరోనా సమయంలో పిల్లలకు మొబైల్ ఫోన్లను ఇవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. విద్యార్థులను సమగ్ర మూర్తిమత్వంతో గురువులు తీర్చిదిద్దాలని ఈ సందర్భంగా గురువులందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డులు అందుకున్న వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 49వ డివిజన్ కార్పొరేటర్ ఏనుగుల మానస, వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాళోజి కళాక్షేత్రం అదనపు పనులు త్వరితగతిన ముగించాలి

హన్మకొండజిల్లాబ్యూరో- ప్రభాతవార్త:



నిర్మాణంలో ఉన్న కాళోజి కళాక్షేత్రం పనులలో ఏవైనా అదనపు పనులు ఉంటే వాటిని వేగవంతంగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదేశించారు. గురువారం హనుమకొండ బాలసముద్రంలోని కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరశీలించారు. ఇప్పటి వరకు పూర్తయిన పనులను కలెక్టర్ తనిఖీ చేశారు. కళాక్షేత్రంలో నిర్మాణ పనులకు సంబంధించి పూర్తి చేయడంపై ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి అంతా సిద్దంగా ఉంచాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అశ్విని తానీజ వాకడే, ఇతర శాఖ అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పర్వతగిరి జడ్పిహెచ్‌ఎస్‌లో గురుపుజోత్సవ వేడుకలు

పర్వగిరి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని స్థానిక జడ్పిహెచ్ఎస్ పర్వతగిరి పాఠశాలలో గురుపుజోత్సవాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బొట్ల గీత, విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, తమ గురువులను పూలమాలలో, బహుతులతో, శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు విలువలతో కూడిన విద్యను అభ్యాసించి సమాజంలో ఉన్నతులుగా ఎదగాలని అప్పుడే వారికి నిజమైన గుర్తింపు గౌరవమన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు వ్యవమరించారు.

## ప్రజా సమస్యలపై పోరాటం చేయాలి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఈ రోజు ఎంసిపిఐ(యు) హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ సబ్యులు కర్ర రాజిరెడ్డి నివాసంలో వక్కల కిషన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వల్లెపు ఉపేందర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యలపై పార్టీ కార్యకర్తలు పోరాటం చేయడానికి సిద్దంగా ఉండాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రబుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశానికి కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి హాజరై మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎన్‌రెడ్డి హంసారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి నీల రవీందర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నగడ్డం నాగార్జున, చీపురు ఒదయ్య, జిల్లా కమిటీ సభ్యులు కూసం బుచ్చయ్య, మొగిళి శ్రీనివాసరావు, మంద భద్రయ్య, ఇంద్రారెడ్డి, రమేష్, మంద రాజేశ్వరరావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర,అవయవ దానం చేసిన వరంగల్ డిపో ఏడిసి సతీమణి

ప్రభాతవార్త- బాలసముద్రం:



ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ వరకు జరుగుతున్న జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా ఆర్టీసి మేనేజింగ్ డైరెక్టర్ వీ.సజ్జనార్ స్ఫూర్తితో వరంగల్ టూ డిపోఏడీసి సలువాది బాబురావు సతీమణి కళావతి ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను సమక్షంలో తమ తదనంతరం తమ నేత్ర అవయవ శరీర భాగాలను తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ వరంగల్‌కి ఇవ్వటానికి ముందుకు వచ్చి ఆర్టీసి వరంగల్ రీజినల్ మేనేజర్ డి.విజయభాను సమక్షంలో హామీ పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటి రీజినల్ మేనేజర్ ఆపరేషన్ కేశరాజు భానుకిరణ్, డిప్యూటి రీజినల్ మనేజర్ మెకానికల్ మాధవరావు, వరంగల్ టు డిపో మేనేజర్ జోత్స్న తదితరులు పాల్గొన్నారు.

## శ్రీవేద పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

శాయంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



శాయంపేట మండలం పెద్దకోడెపాక గ్రామంలోని శ్రీవేద పాటశాలలో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధకృష్ణన్ జయంతి సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు విజయ్ మాట్లాడుతూ సర్వేపల్లి రాధాక్రిష్ణన్‌ను గుర్తు చేసుకుంటూ ఆయన విద్యార్థుల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన విధానాన్ని ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు గుర్తుంచుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల సంక్షేమం కోసం వారిన బావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులను పూలమాలతో, నూతన వస్త్రాలతో సన్మానించి, ఆశీస్సులు పొందారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వేద, ప్రియాంక, శ్రీవాణి, సల్మా, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయనిగా ఎంపికైన బండి రవీందర్‌కు సన్మానం

ప్రభాతవార్త- సుబేదారి:



శుక్రవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపీ కావ్య ఎమ్మెల్యే నాగరాజు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందీ పండిట్ బండి రవీందర్, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయనిగా ఎంపికైనందుకు హనుమకొండ ఎంపి కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.రాగరాజులు చేతుల మీదుగా బండి రవీందర్‌ని సత్కరించారు.

# జాడలేని అంగన్‌వాడీ యూనిఫాంలు

### ఉదయం ఇచ్చారు సాయంత్రం తీసుకున్నారు.
### ఇదేమని అడిగిన టీచర్లకు నిర్లక్ష్యపు సమాధానాలు
### అంగన్‌వాడీ విద్యార్థులకు యూనిఫాంలు అందించాలి



**ములుగు, 5, ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకే పరిమితం చేసిన స్కూల్ యూనిఫాంలు అంగన్‌వాడీ కేంద్రాలలోని విద్యార్థు లకు అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంగన్‌వాడీ విద్యార్థుల యూనిఫాంలు అందజేతలో అన్నీ అపశృతులే జరిగాయి. ప్రభుత్వం ప్రకటించి సుమారు రెండు నెలలు దాటినప్పటికీ ఇంత వరకు అంగన్ వాడీ సెంటర్లలో యూనిఫాంలు పంపిణీకి నోచుకోలేదు. సకాలంలో అంగన్ వాడీ విద్యార్థులకు యూనిఫాంలకు అందజేయాలని, మహిళా సంఘాల ద్వారా స్టిచ్చింగ్ చేయించి పంపిణీ చేయాలని దీనితో అటు మహిళా సంఘాల ఉపాధి కలుగుతుందని, ప్రభుత్వం యోచించింది. బాలికలకు ఫ్రాక్, బాలురకు నెక్కరు, షర్టులు ఒక్కో ఫ్రాక్‌కు 60 రూపాయలు, బాలుర డ్రెస్సు కు రూ. 80 లు చెల్లించేందుకు నిర్ణయించారు. అందులో భాగంగానే రాష్ట్రంలో కొన్ని జిల్లాలను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టి ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో ఉండే అంగన్‌వాడీ కేంద్రాలలో చదువుకునే విద్యార్థులకు యూనిఫాం అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక తయారు చేసింది. అందులో భాగంగానే ములుగు జిల్లాను కూడా ఎంపిక చేసింది. జిల్లాలో సుమారు 60 అంగన్‌వాడీ కేంద్రాలను ఎంపిక చేసి వాటికి యూనిఫాం అందజేసేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపందించింది. అయితే ఏమైందో ఏమో గాని జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణల్లో ఉన్న కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు అందజేశారు. అవికూడా ఉదయం పూట యూనిఫాంలు ఇచ్చారు. సాయంత్రం తీసుకున్నారని అంగన్‌వాడీ టీచర్లు ఆవేదన చెందుతున్నారు. ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని కొత్తగా వచ్చిన సూపర్ వైజర్ గురువారం తనిఖీ చేశారు. కేంద్రంలో విద్యార్థులకు స్కూల్ యూనిఫాంలు లేకపోవడంతో ఎందుకు లేవని అంగన్‌వాడీ టీచర్‌ను ప్రశ్నించారు. దీనితో ఆమె మాట్లాడుతూ యూనిఫాంలు విద్యార్థులకు ఇవ్వలేదని, తమ సెంటర్‌లో యూనిఫాంలను విద్యార్థులకు ఉదయం పూట ఇచ్చి సాయంత్రం తీసుకున్నారని తెలిపారు. సెంటర్‌లో విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటానికి కారణం అడుగ్గా, అంగన్‌వాడీ సెంటర్‌లో నమోదైన విద్యార్థులు అనేక మందిని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారని, తాము వారికి ఎంత చెప్పిన వినడం లేదని అన్నారు. చిన్న వయస్సులోనే ప్రైవేటు పాఠశాలలకు వెళుతున్నారని, దీనితో వారు అంగన్‌వాడీ సెంటర్‌కు రావడంలేదని ఈ కారణంతోనే విద్యార్థుల హాజరు శాతం తగ్గుతుందని తెలిపారు. దీనితో స్పందించి అంగన్‌వాడీ సూపర్ వైజర్ మాట్లాడుతూ ఆయా, టీచర్‌లు విద్యార్థుల తల్లిదండ్రుల ఇండ్లకు వెళ్లి వారిని మోటివేట్ చేయాలని, అంగన్‌వాడీ సెంటర్లకు పంపించడం వలన ఏం లాభాలు ఉన్నాయో వారికి వివరించాలని, వారిని మోటివేట్ చేసి విద్యార్థులు రెగ్యులర్‌గా అంగన్‌వాడీ సెంటర్‌లకు వచ్చేలా చూడాలని తెలిపారు. అయితే పోషణ మాసం సందర్భంగా త్వరలో లక్ష్మీదేవిపేటలో జరిగే కార్యక్రమానికి సూపర్‌వైజర్ హాజరు కావాలని కోరగా ఆమె సానుకూలంగా స్పందించి హాజరవుతానని హామీ ఇచ్చారు.

# ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



### ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలని వక్తల పిలుపు

***ములుగు జిల్లా, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త :***

సమాజ సామాజిక నిర్మాతలు అయిన ఉపాధ్యాయులు గౌరవించడం ఈ సమాజ బాధ్యత అని ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహామూర్తి పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన సందర్భంగా వాజేడు వెంకటా పురం మండలాల ఉపాధ్యాయులను ఏఎన్ఎస్ ఆధ్వర్యంలో నర్సింహా మూర్తి సాల్వా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమం వెంకటా పురం మండల కేంద్రంలోని పిఏసిఎస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. సమాజంలో ఉపాధ్యాయుల బాధ్యత గురుతరం అయినది అని అన్నారు. ఏజెన్సీలో విద్యావ్యవస్థను బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఉపాధ్యాయుల సేవ ఘననీయమైనది అన్నారు. ప్రపంచంలో ఎన్ని వృత్తులు ఉన్నా అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి మాత్రమే అన్నారు. ఏజెన్సీలోని ఆదివాసీ బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్యను పటిష్టం చేయడానికి కృషి చేస్తున్న ఉపాధ్యాయులకు భవిష్యత్‌లో ఆదివాసీ నవనిర్మాణ సేన నుండి ప్రతియేటా గౌరవిస్తామని తెలిపారు. ఆదివాసీ అడ్వకేట్ వాసం నాగరాజు మాట్లాడుతూ అన్ని దానాలా కన్నా విద్యాదానం గొప్పదన్నారు. ఉపాధ్యాయులను గౌరవించడం అందరి బాధ్యత అన్నారు. ఆదివాసీ మేధావి చింత సర్వేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు భావి భారత నిర్మాతలు అన్నారు. ఒక డాక్టర్ తప్పు చేస్తే ఒక రోగి మాత్రమే చనిపోతారు. ఒక ఇంజనీర్ తప్పుచేస్తే ఒక కట్టడం కూలిపోతుంది. కానీ ఉపాధ్యాయుడు తప్పు చేస్తే ఈ సమాజం కూలిపోతుందని అన్నారు. పూనెం సాయి మాట్లాడుతూ గురువులు అందరికి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో అసౌకర్యాల నడుమ పనిచేస్తున్న ఉపాధ్యాయులను గుర్తించి మమ్మల్ని గౌరవించడం మాకెంతో ప్రోత్సాహంగా ఉందని వారన్నారు. ఇలాంటి అరుదైన కార్యక్రమాన్ని నిర్వహించి నందుకు ఆదివాసీ నవనిర్మాణ సేన సంఘం వారికి ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. గిరిజన ప్రాంత విద్యా పటిష్టతకు తాము ఎప్పుడు కట్టుబడి ఉంటామని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్ల తర్వాత మా సేవలను ఆదివాసీ నవనిర్మాణ గుర్తించడం మాకెంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పీర్ల కృష్ణ బాబు, కోరం సంతోష్, పసుల సూర్య నారాయణ, పరమేశ్వర్‌రావు, బొగ్గుల లక్ష్మయ్య, పూనెం రమేష్, చిరంజీవి, జీవన్ జ్యోతి, ఇందిర, జయశ్రీ, జయందర్, నాగరాజు, కృష్ణరావు, ఏఎన్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# జాయింట్ సర్వే నిర్వహించి

### సాగులో ఉన్న రైతులకు పట్టాలివ్వాలి
### సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్

**ములుగు, ప్రభాతవార్త :** అటవీశాఖ, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి సాగులో ఉన్న రైతులకు పట్టాలివ్వాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్ అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్‌కు ఆయన ఆధ్వర్యంలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన నిరుపేద ఎస్సీ, కులానికి చెందిన పోడు రైతులు గత 45 సంవత్సరాలుగా అదే శివారుకు చెందిన 368 సర్వే నెంబర్ భూమిలో పోడు సాగులో ఉంటున్నారు. అలాంటి వారిని ఫారెస్టు వారు ఈ భూమి అటవీశాఖది అని సాగు చేయవద్దని కేసులు కూడా పెట్టి జైలుకు పంపించారని వినతి పత్రంలో తెలిపారు. జైలు నుండి విడుదల అయిన తరువాత కూడా మోఖా పైకి వెళ్లి సాగు చేసుకుంటున్నారని, అయినా అటవీశాక అధికారులు భయ భ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అసలు ఆ భూమి అటవీశాఖది కాదని, అది రెవెన్యూ భూమి దానికి సర్వే నెంబర్ కూడా ఉందని ఇలాంటి వాటి పైన అటవీశాఖ అధికారులు దాడులు చేయడం సరికాదని అన్నారు.



ఈ విషయంలో జిల్లా కలెక్టర్ స్పందించి జాయింట్ సర్వే నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ వెంకటాపూర్ మండల కార్యదర్శి బండి నర్సయ్య, కన్వీనర్ ఎండీ. అమ్జద్ పాషా, సిపిఐ ములుగు మండల కార్యదర్శి ముత్యాల రాజు, నాయకులు సమ్మక్క, జ్యోతి, రమేష్, రజిత తదితరులు పాల్గొన్నారు. లత, వీఓ అధ్యక్షురాలు కవిత, ఆఫీస్ సబార్డినేట్ కొత్తపల్లి ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

# రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్న షర్మిలా టీచర్

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల అవార్డు స్వీకరణ



**ములుగు, , ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని అలుబాక జడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గణితం టీచర్‌గా విధులు నిర్వర్తిస్తున్న చల్లా షర్మిలా ఉపాధ్యాయు రాలు హైదరాబాద్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు తీసుకున్నారు. తన 20 సర్వీసులో ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థు లను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది వారికి మంచి జీవితాన్ని అందించిన షర్మిలా టీచర్ అటు టీచర్‌గానే కాక ఇటు రిసోర్స్ పర్సన్స్‌గా బహుముఖ ప్రజ్ఞను ప్రదర్శించారు. ఈ నేపధ్యంలో ఆమె సేవలను గుర్తించిన ప్రభుత్వం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును తీసుకున్నారు. ఆమె చేసిన సేవలకు గుర్తుగా ఎన్నో అవార్డులు అందుకున్నారు. ఈ నేపథ్యంలో షర్మిలా చేసిన సేవలను గుర్తించిన విద్యాశాఖ తరపున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. ఆమె కృషి పట్టుదలకు, వృత్తిపట్ల ఉన్న నిబద్ధతతకు, అంకితభావానికి రానున్న రోజుల్లో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకుంటుందనడంలో సందేహం లేదు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీత షర్మిల టీచర్ మాట్లాడుతూ తాను విద్యారంగానికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర స్తాయి అవార్డు అందేలా కృషి చేసిన ప్రతి పీఆర్టీయు టిఎస్ ములుగు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రమేష్, వేం యాకూబ్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జీ సభాధ్యక్షులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారుడు కె. కేశవారావు, ఎమ్మెల్సీలు కోదండరాం, రఘోత్తం రెడ్డి, నర్సిరెడ్డి, ఏవిఎన్ రెడ్డి, ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కే.వి నరసింహా రెడ్డి, సాంకేతిక విద్యా సంచాలకులు శ్రీదేవసేన, ఇంటర్ విద్యా సంచాలకులు శృతి ఓజా, ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి తదిరులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవిపేటలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

**వెంకటాపూర్, ప్రభాతవార్త :** సర్వేపల్లి రాధాక్రిష్ణణ్ జయంతిని పురస్కరించి జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవాన్ని వెంకటాపూర్ మండలం లో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల ధర్మప్రచారకులు, గో సంరక్షణ సమితి నాయకులు మందల రమణారెడ్డి, భూక్య జవహర్ నాయక్, కారుపోతుల యాదగిరిల ఆధ్వర్యంలో మండలంలోని నల్లగుంట, లక్ష్మీదేవిపేట పాఠశాలల్లో ఉపాధ్యాయులను సన్మానించారు. అలాగే లక్ష్మీదేవిపేట గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గ్రామ మాజీ సర్పంచ్ గట్టు కుమార స్వామి, ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. అలాగే ఎంపీపీఎస్ లక్ష్మీదేవిపేట లో ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అలాగే మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వేల్పుగొండ రవీందర్ ఆధ్వర్యంలో పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయినీ ఉపాధ్యాయు లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ధరంసింగ్, రామగిరి శ్రీనివాస్, ప్రభాకర్ రెడ్డి, గువ్వ శరత్, శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, సూత్రాల రవి, ఉపాధ్యాయులు బండి సురేశ్, సుధాకర్, కొండ్ల క్రిష్ణమూర్తి, శ్రీనివాస్, రామక్రిష్ణ, దీప్తి, పద్మ, స్వర్ణతదితరులు పాల్గొన్నారు.



# సరిహద్దు ఎన్‌కౌంటర్‌తో అలజడి...?

లచ్చన్న మృతితో కోల్కోలేని ఎదురుదెబ్బ

మావోలమకాంపై తుపాకుల గుండ్ల వర్షం

ఎదురు కాల్పుల్లో తుడిచిపెట్టుకుపోయిన మణుగూరు కమిటీ

ఉలిక్కిపడిన ఏజెన్సీ గ్రామాలు



**మేడారం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త:** సరిహద్దు అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌తో అలజడి రేపింది. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఉన్నట్లుండి చాలా కాలానికి మావోయిస్టులకు, పోలీసులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు మొత్తానికి మృతి చెందడం, పోలీసులలో ముగ్గురికి తీవ్ర గాయాలు కావడం రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. మణుగూరు ఏరియా అడవుల్లో మావోయిస్టులు మకాం వేసి ఉన్నట్లు కనిపెట్టిన పోలీసులు ఆ దిశగా అడుగులు వేశారు. అడవుల్లో మకాం వేసిన మావోయిస్టులు తమ కార్యకలాపాలు చురుకుగా సాగిస్తున్నారు. అందుకు పోలీసులు అప్రమత్తమై ఆ ఏరియా చుట్టూ రాక పోకలపై నిఘా పెట్టారు. మణుగూరు బయ్యారం, ములుగు జిల్లా సరిహద్దు ప్రాంతమైన రంగాపురం వరకు నిఘా నేత్రం పెట్టారు. ఈ క్రమంలో మావోయిస్టులు చందాలకు దిగారని పసిగట్టిన పోలీసులు అణువు అణువు గాలించినట్లు తెలిసింది. పోలీసులకు ఒక యువకుడు పట్టుపడటంతో ఉన్న విషయం అంతా వెల్లడించినట్లు తెలిసింది. చందాల వసూళ్లకు వచ్చి పట్టుబడినట్లా, లేక కూరగాయలకు వచ్చి పట్టుబడినట్లా . ఆ కొరియర్ నుండి పోలీసులు కీలక సమాచారాన్ని రాబట్టారు. ఈ క్రమంలో పినపాక నుండి రంగాపురం వరకు రహదారులన్నీ దిగ్భంధం చేశారు. రోడ్డుకు పక్కనే సమీప అడవిల్లో మావోయిస్టులు మకాం వేసినట్లు తెలియడంతో వెంబడించారు. ఇరు వర్గాల మధ్య జరిగిన కాల్పుల్లో ఆరుగురు మావోయిస్టులు అక్కడికక్కడే మృతి చెందారు. పోలీసుల్లో సైతం ముగ్గురు జవాన్లకు తీవ్ర గాయాలై భద్రాచలం ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తుంది. ఈ ఎన్‌కౌంటర్‌తో మణుగూరు ఏరియా కమిటీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోయినట్లు తెలుస్తుంది. ఇందులో అగ్ర నాయకుడు లచ్చన్న ఉన్నట్లు వెల్లడైంది. వారం రోజుల క్రితం జరిగిన ఎన్‌కౌంటర్‌లో భగత్ అలియాస్ జగన్ మృతి చెందడం తో మావోయిస్టులకు కోల్కోలేని ఎదురుదెబ్బ తగిలింది. తాజాగా రెండు జిల్లాల సరిహద్దు అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరగడం రాష్ట్రంలోనే కలకలం రేపింది. భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాలో ఈ సంఘటన చర్చానీయాంశంగా మారింది.

# అనారోగ్యంతో తల్లిడిల్లే తల్లిదండ్రులు ఒకచోట

## మెడికల్ గ్రౌండ్‌లో ఉద్యోగం పొందిన కుమారులు మరోచోట

మెడికల్ అన్‌ఫిట్ కోటాలో నియామకమైన ఉద్యోగులకు

5 శాతం ఇచ్చే వాటాను 10 శాతానికి పెంచాలి

సీఎండీని వేడుకుంటున్న బాధిత కుటుంబ సభ్యులు

**ములుగు, ప్రభాతవార్త :** టీజీఎన్‌పీడీసీఎల్ మరియు టిజీఎస్‌పీడీసీఎల్ మరియు టిజీ ట్రాన్స్‌కో సంస్థలలో వివిధ రకాల క్యాడర్ లలో విధులు నిర్వహిస్తున్న ఉద్యగస్తులు వారి యొక్క సర్వీసు మధ్యలో వివిధ రకాల అనారోగ్య సమస్యలతో అనగా ఉదాహరణ కు ఓపెన్ హార్ట్ సర్జరీ, క్యాన్సర్, కిడ్నీ సంబంధిత వ్యాధులు మరియు మానసిక సమస్యలతో బాధపడుతున్న ఉద్యోగులు అలాగే విధి నిర్వహణలో ఎలక్రికల్ యాక్సిడెంట్స్ అయిన ఉద్యోగులు కాళ్ళ, చేతులు పూర్తిగా పోయిన వారు, మెడికల్ బోర్డు నిర్వహించే పరీక్షల్లో అన్‌ఫిట్ అయి వారసత్వంగా వారి యొక్క కుమారులకు లేక కుమార్తెలకు కారుణ్య నియామకం కింద ఉద్యోగం ఇస్తున్నారు. కంపెనీ కూడా వారి యొక్క వారసులకు వారి వారి అర్హత ను బట్టి ఉద్యోగం ఇవ్వడం జరుగుతుంది. అయితే ఇక్కడ మెడికల్ అన్‌ఫిటన అయిన ఉద్యోగుల పిల్లలకు ఇచ్చే వాటా కోటాను 5 శాతంగా కంపెనీ నిర్ణయించి వారిని రిక్రూట్‌మెంట్ చేయడం జరుగుతుందని, అయితే కొన్ని పాత ఉమ్మడి జిల్లాల ప్రకారం ఈ యొక్క 5 శాతం కోటా అయిపోయిందని అనే ఒక కారణంతో కొత్తగా రిక్రూట్ చేసే ఉద్యోగులను వేర్వేరు జిల్లాలకు పంపించటం జరుగుతుంది. ఇక్కడి వరకు అంతా బాగానే ఉంది, కానీ కొత్తగా విధుల్లో చేరిన ఉద్యోగులు వేరే జిల్లాకు వెళ్లడం వలన అక్కడ వాతావరణం, భౌగోలిక పరిస్థితులపై అవగాహన లేకపోవడం వలన మరియు కొన్ని ఆరోగ్య సమస్యలతో అనేక ఇబ్బందులకు గురి అవు తున్నారు. దాని వలన వారి యొక్క విధులను సక్రమంగా నిర్వహించలేక పోతున్నామని ఉద్యోగులు ఆవేదన చెందు తున్నారు. అలాగే ఇంకొక కారణం ఏమిటంటే అనారోగ్య కారణాలతో వారి యొక్క స్వంత జిల్లాలో ఉండే తల్లిదండ్రులను హాస్పిటల్‌కు రెగ్యులర్‌గా చెక్‌అప్ చేయించవలసిన బాధ్యత వీరి పిల్లల మీద పడుతుంది. అయితే వీరు వారి యొక్క తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే పరిస్థితి లేక దూరంగా ఉండి విధులు నిర్వర్తిస్తూ ఎంతో మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అయితే కంపెనీ (టీజీఎన్‌పీడీసీఎల్) లో 5 శాతం కోటా అనేది గత 25 సంవత్సరాల నుండి అమలు చేస్తున్నారని, ఇలా ఉద్యోగం పొందిన వారు జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ నుండి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ వరకు విధులు నిర్వహించి రిటైర్‌మెంట్ అయి మరియు చనిపోయిన వ్యక్తులు చాలా మంది ఉన్నారు. కావున ఈ యొక్క కోటాలో 5 శాతంగా ఉన్న కోటాను 10 శాతానికి పెంచి సవరణ చేయాలని పలువురు బాధిత ఉద్యోగులు ట్రాన్స్‌కో ఉన్నతాధికారులను కోరుతున్నారు. 5 శాతం నుండి 10 శాతానికి పెంచడం వలన ఎంతో మంది ఉద్యోగులు వారి యొక్క సొంత జిల్లాల్లో పనిచేయడానికి వీలు కలుగుతుంది. వారికి వారి తల్లిదండ్రులను చూసుకునే అవకాశం కూడా కలుగుతుంది. ఇటీవల కొత్తగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రేస్ ప్రభుత్వం నియ మించిన సీఎండీలుగా ఐఏఎస్‌లు అధికారులు ఉండటం వలన కంపెనీ లో ఎన్నో ఉద్యోగుల ప్రయోజనాలు కలిగే సంస్కరణలు చేశారు. అలాగే సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్స్ లాంటి ఉద్యోగుల సమస్యలను సీఎండీ ఆధ్వర్యంలో పరిష్క రించారు. దీనితో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లె ఉండి కోర్టులకెక్కిన సమస్యలను సైతం సీఎండీ పరిష్కరించి చర్యలు తీసుకోవడం వలన ఎంతో మంది ఉద్యోగులు పదోన్నతులు పొంది లబ్ది పొందారు. అలాగే మెడికల్ అన్‌ఫిట్ పై కూడా శ్రద్ద పెట్టి కోటాను 5 శాతం నుండి 10 శాతానికి పెంచి ఆదుకోవాలని కోరుతున్నారు. మెడికల్ గ్రౌండ్‌లో ఉద్యోగం పొందిన వారు 5 శాతం కోటా కారణంగా తల్లిదండ్రులకు దూరంగా వేర్వేరు జిల్లాలో ఉండటంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. అనారోగ్యంతో ఉన్న తల్లిదండ్రులకు దూరంగా ఉండి వారికి వైద్య సేవలందించలేకపోవడంతో అటు తల్లిదండ్రులు, ఇటు కుమారులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. ఇప్పటికైనా సీఎండీ దయతో మెడికల్ గ్రౌండ్‌లో నియామకమైన వారిని స్వంత జిల్లాలోనే ఉండేలా చర్యలు తీసుకుంటే వారికి తగిన న్యాయం జరుగుతుందని బాదిత ఉద్యోగుల విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆశ్రమ స్కూళ్ల నిర్వహణపై ఐటిడీఏల నిర్లక్ష్యం....?

తాడ్వాయిలో ఏజిసి కాలేజీ వెనుక గోడ కూలినా పట్టింపులేదా ..?

నిర్వాహకుల నిర్లక్ష్యానికి అద్దం పట్టింది

కొడిసెల హైస్కూల్ పరిస్థితి కూడా ఇదే

పాఠశాల ఆవరణలు అంతా బురదమయం

**మేడారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** గిరిజన విద్యార్థులు చదువుకునే ఆశ్రమ పాఠశాల నిర్వహణపై ఐటిడీఏ నిర్లక్ష్యం వహిస్తుందనే ఆరోపణలు వస్తున్నాయి. పాఠశాల నిర్వహణ అధ్వాన్నంగా మారినా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నిస్తున్నారు. తాడ్వాయిలో ఏజిసి కాలేజీ వెనుక గోడ కూలినా పట్టింపులేదాని అంటున్నారు. ఆశ్రమ స్కూల్స్ నిర్వాహకుల నిర్లక్ష్యానికి ఇటువంటి పనులు అద్దం పడుతున్నాయని అంటున్నారు. ఇదే క్రమంలో కొడిసెల హైస్కూల్ సైతం స్కూల్ ఆవరణ మొత్తం బురదమయంగా మారింది. ముందున్నటువంటి ప్రహరీగోడ శిథిలావస్థకు చేరింది. విద్యార్థులు ప్రార్థనలు చే యాలన్నా, భోజనం చేసే వంట గదివైపు వెళ్లి తిరిగి తరగతి గదులకు వెళ్లాలంటే బురుదలోనుండే పోతున్నారు. పాఠశాల ఆవరణంతా బురదమయంగా మారింది.తాడ్వాయిలో ఏజిసి కాలేజీ ఆవరణంతా బురదమయంగా మారింది. విద్యార్థులు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడుతున్నారు. ఐటిడిఏ డీడీ ఈ కళాశాల నిర్వహణను,ఆశ్రమ స్కూల్స్ నిర్వణను తనిఖీలు చే యకపోవడమే కారణమని ఆరోపణలు వస్తున్నాయి.

# ఏటూరునాగారం వార్త

## ఉపాధ్యాయులను సన్మానించిన పూర్వ విద్యార్థులు

*ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:*



స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా 1991-1992 విద్యా సంవత్సరం మరియు 2000-2001 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వా విద్యార్థినీ, విద్యార్థులు గురువారం పాఠశాలలోని ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

**పూర్వ ఉపాధ్యాయురాలు క్రీడా సామాగ్రి వితరణ :**

స్థానిక జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలోని విద్యార్థినీ, విద్యార్థులకు విశ్రాంత ఉపాధ్యాయురాలు వరలక్ష్మి గురువారం క్రీడా సామాగ్రి వాలీబాల్స్, కేరమ్‌బోర్డ్స్,క్రికెట్ బ్యాట్స్‌లను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు సాయిని మహేష్, పర్వతాల భిక్షపతి, సారయ్య, వాణిశ్రీ, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ

**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త:** గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏటూర్‌నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ గురువారం అన్నారు. ఈ నెల 9వ తేదీ వరకు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎండి) హెచ్చరికల నేపథ్యంలో ములుగు జిల్లాను అరెంజ్ అలర్ట్ జారీ చేసిన సందర్భంగా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్లల్లోనుండి బయటకు రావద్దని, ప్రయాణాలుంటే వాయిదా వేసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర సామాగ్రి ఆహారం, నీరు, మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ బృం ధాలు ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొనడానికైనా సిద్దంగా ఉన్నాయని, ఏదైనా సహాయం కోసం అత్యవసర పరిస్థితులను చేధించడానికి పోలీస్ స్టేషన్‌లేదా ఏఎస్పీ ఏటూర్‌నాగారంను సంప్రదించాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు.

## భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలి

పసర ఎస్ఐ కమలాకర్



**గోవిందరావుపేట,సెప్టెంబర్05,ప్రభాతవార్త:** గోవిందరావుపేట మండలం లోని అన్ని గ్రామాలలో భక్తులు భక్తిశ్రద్ధలతో, శాంతియుత, ప్రశాంత వాతావరణంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని పసర ఎస్ఐ కమలాకర్ అన్నారు. పస్రా పోలీస్ స్టేషన్లో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండపాలను ఏర్పాటు చేసేందుకు నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. డీజేలపై నిషేధం విధించినట్లు తెలిపారు. వాటి బదులుగా రెండు చిన్న సౌండ్ బాక్స్‌లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా గొడవలకు అస్కారం లేకుండా జాగ్రత్త వహించాలని, మండపాల ఏర్పాటు పై పోలీసులకు సమాచారం అందించి, వారికి సహకరించాలన్నారు. అదేవిధంగా వాహనాలు ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా మండపాలను ఏర్పాటు చేసుకోవాలని గణపతి ఉత్సవాల ఉత్సవ కమిటీ సభ్యులకు సూచించారు. మండపాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైర్లను ఉపయోగించుకోవాలని సూచించారు. మండపాల వద్ద, నిమజ్జనం రోజున మద్యం తాగొద్దని, దాని వల్ల గొడవలు జరిగే ఆస్కారం ఉందన్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవ కమిటి సభ్యులు మండపాల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో 18 గ్రామ పంచాయితీల గణపతి ఉత్సవ కమిటీల సభ్యులు పాల్గొన్నారు.

# చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



## వామపక్ష పార్టీల డిమాండ్

**గార్ల, సెప్టెంబర్5 ప్రభాతవార్త:**

రాంపురం సమీపంలోని పాఖాలయేటి చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి సత్వరమే నిధులు మంజూరు చేయాలని వామపక్షపార్టీల నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, కందునూరి శ్రీనివాస్, జడసత్యనారాయణ కాంగ్రెస్ రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెక్‌డ్యాంపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తు గురువారం వామపక్షపార్టీల ఆధ్వర్యంలో చెక్‌డ్యాం వద్ద ఆందోళన చేపట్టారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు ఎన్నో యేండ్ల తరబడి రాంపురం, మద్దివంచ పంచాయితీకి చెందిన గ్రామాల ప్రజలు వర్షాకాలం మూడు నెలలతో పాటు యేడాది పొడుగునా పాఖాలయేటి వరధ తాకిడితో గార్ల మండలానికి రవాణమార్గం రాకపోకలు తెగిపోయి అనేక అవస్థలు పడుతుంటారని, ప్రభుత్వాలు మారుతున్నాయని ఇచ్చిన హామీలు నీటిమీద రాతలుగా మిగిలిపోతున్నాయే గాని నిర్మాణంనకు నోచుకున్నా పాపానపోవడం లేదని ఆవేధన వ్యక్తం చేశారు. పాలకులు సర్వేలు చేస్తామని నిధులు మంజూరు అవుతాయని మభ్యపెడుతు ప్రతియేటా నరకయాతన పడుతున్న సమీప ప్రజలను మోసం చేస్తున్నారని, ఇంకా ఎన్నాళ్ళు ఈమోసపూరిత మాటలతో మభ్యపెడుతుంటారు, ప్రజాపాలన అంటు మండల ప్రధాన సమస్యగా మూలుగుతున్నట్లు రాష్ట్రం మొత్తం తెలిసినా ప్రజాసమస్యలను తీర్చలేని ప్రభుత్వాలు పాలన ఎవరికోసం చేస్తున్నారని భావోద్వేంగా వారు ప్రభుత్వాలను ప్రశ్నించారు. రహదారిమార్గం సరిగా లేక యేటా ఎంతో మంది వరదప్రవాహంలో కొట్టుకొనిపోయి ప్రాణాలు పోగొట్టుకున్న, అదృష్టవశాత్తు ప్రాణాలతో బయటపడ్డ సంఘటనలు ఎన్నో జరుగుతున్నాయి. ఈదుర్ఘటనలు జరుగుతున్నట్లు ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులకు తెలిసి కూడ ప్రభుత్వంతో పొట్లాడి నిధులు మంజూరు చేయించడంలో ఏఒక్కరు శ్రద్దచూపడంలేదంటే ప్రజలు గెలిపించి పొందిన ఉన్నత పదవులు స్వలాభం కోసమేనా అని మండిపడ్డారు. ఇప్పటికైనా పాలన, ప్రజాసమస్యలపై అనుభవం ఉన్న స్థానిక ఎమ్మెల్యే హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వంతో పొట్లాడి నిధులు మంజూరు చేయించాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో నాయకులు జి.సక్రు, జంపాల వెంకన్న, అంబటి వీరస్వామి, ఇర్రిరవి, గుండేటి వీరభద్రం, పోతుల నరసింహారావు, రాంబాబు, సర్వయ్యభిక్షం, తదితరులున్నారు.

# చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు భూసేకరణ పూర్తిచేయాలి

## సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ

**భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త**

చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయంలో భూసేకరణ ప్రక్రియ, అటవీ రెవిన్యూ భూములు రీ కన్సలేషన్ తదితర అంశాలపై రెవిన్యూ, అటవీ, ఇరిగేషన్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ, రెవిన్యూ, ఇరిగేషన్ భూముల సమస్యల పరిష్కారంకు ఆయా శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి నివేదికలను అందజేయాలన్నారు. చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి బీరసాగర్ నుండి అవసరమైన ఇసుక కేటాయింపులు చేయాలని సూచించారు. రెండో దశ ప్రాజెక్టు నిర్మాణంకు అవసరమైన అటవీ భూముల కొరకు పీసీసీఎఫ్‌కు ఇరిగేషన్ ఎస్ఈ ద్వారా ప్రతిపాదనలు అందజేయాలన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా 4 మండలాల్లోని 45,280 ఎకరాల ఆయకట్టు సాగుకు నిరందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు అని 14 చెరువులు ద్వారా 63 గ్రామాలకు త్రాగునీటి సౌకర్యం కల్పించబడుతుందని అన్నారు. అనంతరం అటవీ, రెవిన్యూ భూముల వివరాలను మండలాల వారిగా సర్వే నెంబర్ ప్రకారం సమీక్షించారు. శాశ్వత పరిష్కారంకు ఇరు శాఖల అధికారులు సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు కేటాయించాలని సూచించారు. ఈసమావేశంలో అటవీశాఖ అధికారి వసంత, ఆర్డీఓ మంగీలాల్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్హార్, ఇరిగేషన్ ఈఈ యాదగిరి, మెగా ప్రాజెక్టు పీఓ పాష తదితరులు పాల్గోన్నారు.

# విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులే

## సన్మాన కార్యక్రమంలో పాల్గోన్న కలెక్టర్, ఎంఎల్ఎ

**భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త**

విద్యార్థుల భవిష్యత్‌కు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులే అని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఐడిఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణరావు, జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, డీఈఓ రాజేందర్, జడ్పీ సీఈఓ విజయలక్ష్మి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి మరువలేనిదని, తాను 1981లో 10వ తరగతి చదివినప్పుడు విద్యార్థి దశ నుండి ప్రజలకు సేవ చేయాలనే సంకల్పం ఉండేదని, తన గురువు కిష్టయ్య నువ్వు మంచి రాజకీయ నాయకుడు కావాలని ఆకాంక్షించారని తెలిపారు. 1989లో సర్పంచ్‌గా ఎన్నికై ప్రజా జీవితంలోకి వచ్చినట్లు తన గురువు చెప్పిన మాట ప్రకారం నేటి వరకు అదే బాటలో పయనిస్తున్నానని వెల్లడించారు. విద్యార్థులు సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలకు అనుగుణంగా చదవి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకుంటామని, అన్ని పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలు కల్పిస్తామని ప్రకటించారు. నియోజక వర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం 10 కోట్లు కేటాయిస్తే 3 కోట్ల 70 లక్షలను గురుకుల పాఠశాలల అభివృద్ధికి కేటాయించినట్లు ఎంఎల్ఎ వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత గురువులకు ఎంతో ప్రాధాన్యత ఉందని, తన తల్లిదండ్రులు ఇద్దరు గురువులే అన్నారు. ఉపాధ్యాయులు ఎంతో విజ్ఞాన వంతులని, సమాజానికి రోల్‌మోడల్ అని, విద్యార్థుల భవిష్యత్‌ను తరగతి గదిలో తీర్చే గురువుల రుణం తీర్చలేనిదని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 37 మందిని ఘనంగా సన్మానించారు.





# పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండ : ప్రభుత్వ విఫ్



**నర్సింహులపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర ప్రభుత్వ విఫ్, స్దానిక ఎమ్మెల్యే డా. రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బంధం చెరువుకు గండి పడటం, గోల్ బొడ్కా తండ గ్రామాల్లోని చెరువులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని నమోదు చేసిన ప్రభుత్వానికి నివేదక పంపాలని ఆదేశించిందన్నారు. నష్టపరిహారంగా ఆవులు, గొర్లకు రూ. 5వేలు, ఎకరాకి రూ. 10వేలు, కూలిన ఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరి చేయనున్నందని, ఎవ్వరు అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి, సోమిరెడ్డి, నాయకులు రాజశేఖర్, దస్రు నాయక్, రఫీ, చిర్ర సతీష్ గౌడ్, దేవిలాలన, రామకృష్ణ, ఖాన్, మల్లయ్య, రజినికాంత్, రవీందర్‌రెడ్డి, మదు, గుండాల బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# చేతికొచ్చిన పంట నీటిపాలైంది

## మహిళా రైతు కన్నీటి వ్యధ

**చిన్నగూడూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు చేతికొచ్చిన పంట నీటిపాలైందని మండల కేంద్రానికి చెందిన మహిళ రైతు పల్లె రజిత వాపోయారు. మండలకేంద్రానికి చెందిన పల్లె రజిత తన భర్త రవి మరణించడంతో తానే రైతు అవతారం ఎత్తి వ్యవసాయం చేసుకుంటూ తన ఇద్దరు కూతుర్లను చదివిస్తూ జీవనం సాగిస్తుంది. అయితే తనకున్న 10ఎకరాల్లో పెసర పంట వేయగా ఇటీవల కురిసిన వర్షాలకు పెసర్లు అన్ని బొప్పుడాలు అయ్యాయని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. పంట పెట్టుబడి కోసం దాదాపు లక్ష రూపాయలు అప్పు తెచ్చి పంటను వేసి కోతుల బెడద నుండి పంటను కాపాడుకోవడానికి ఇద్దరు వ్యక్తులకు కూలి ఇచ్చి పంటను కాపాడుకుంటూ వస్తే తీరా నోటికాడికొచ్చే సమయంలో వర్షం తమను నిండా ముంచిందని సదరు మహిళా రైతు కన్నీంటి పర్యాంతమయ్యారు. తన కుమార్తెల చదువు కోసం ఎన్నో కష్టాలు పడి పంట సాగు చేయగా అకాల వర్షం వల్ల వేసిన పంట మొత్తం గింజలు మొలకెత్తి అక్కరకు రాకుండా పోయాయని వాపోయారు. ప్రభుత్వ అధికారులు తమ పంటను పరిశీలించి ప్రభుత్వం ద్వారా తమ కుటుంబానికి ఆర్థికసాయం అందించాలని మహిళా రైతు వేడుకుంటుంది.



# హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారులు కలిసి రావాలి..

## జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు సావిత్రి

**చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

హక్కుల పరిరక్షణ కోసం వినియోగదారులంతా ఏకమై కలిసి రావాలని జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షురాలు మేడిపల్లి సావిత్రి పిలుపునిచ్చారు. ఈమేరకు మండలకేంద్రంలో గురువారం వినియోగదారులు హక్కులు, వస్తూ నాణ్యతకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. వినియోగదారుల పరిరక్షణ కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజు, సీనీయర్ అసిస్టెంట్ ఎండి ముబీనోద్దిన్, జూనియర్ అసిస్టెంట్ ప్రేమ్ కుమార్, లక్ష్మీకాంత్, శివ, ఏఎస్ఓ సాయిలు, వినియోగదారులు పాల్గొన్నారు.



# విద్యుత్ అధికారుల పర్యవేక్షణ

**చిన్నగూడూరు, సెప్టెంబర్5, ప్రభాతవార్త:**

మండలకేంద్రంతో పాటు మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు విరిగిపోయిన విద్యుత్ స్థంభాలను, వైర్లను జిల్లా విద్యుత్‌శాఖ అధికారి నరేష్, డిఈలు మధుసూదన్, హరిప్రసాద్ సిబ్బందితో కలసి పరిశీలించారు. మండల వ్యాప్తంగా అకాల వర్షానికి దాదాపు 25లక్షల మేర నష్టం వాటిల్లిందని వారు తెలిపారు. 24ట్రాన్‌ఫార్మర్‌లు, 238విద్యుత్ స్థంభాలు నెలకొరిగి దెబ్బతిన్నాయని అన్నారు.



# వరద బాధితులకు బాసటగా నిలిచిన మాజీ ఎమ్మెల్సీ

**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వరద బాధితులకు బాసటగా నిలిచేందుకు నియోజకవర్గంలో కాంగ్రెస్ నేతలతో కలిసి కొండా మురళీధర్‌రావు సుడిగాలి పర్యటన చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరద ముంపునకు గురైన ఎన్ఎన్‌నగర్, డికె నగర్, మైసయ్య నగర్ బాధితులకు కొండా మురళీధర్‌రావు సొంత ఖర్చులతో ఆయనే స్వయంగా నిత్యావసర వస్తువులు, సరుకులతో కూడిన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మురళీధర్‌రావు మాట్లాడుతూ మాట్లాడుతూ వరదల కారణంగా ముంపునకు గురైన బాధితులకు తాత్కాలిక ఉపశమనం చేకూర్చే కార్యక్రమాలు కాకుండా వరదలు రాకుండా నిపుణులతో సర్వే నిర్వహించి శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేస్తామన్నారు. బాధిత కుటుంబాలు ఎవ్వరూ బాధ పడొద్దని పట్టాలు రాని వారికి కొంతమందికి త్వరలోనే పట్టాలను అందించే దిశగా చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోకు తెలిపారు. అంతేకాకుండా మీకు ఎల్లప్పుడు అండగా కొండా దంపతులు ఉంటారని భరోసా కల్పించారు. లేబర్ కాలనీలో కొండా మురళీధర్ రావు బాల్య మిత్రుడు అనారోగ్యంతో బాధ పడుతుండగా పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. 19వ డివిజన్ కాశీబుగ్గలోని శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. శివలయానికి

**అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా ఉంది**

**కాశీబుగ్గ ఆలయంలో ప్రత్యేక పూజలు**

**కొండా మురళీధర్‌రావు**

సంబంధించి ఒక కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేస్తామని కమిటీ సభ్యులకు హామీ ఇచ్చారు. అలాగే కాశీబుగ్గ బతుకమ్మ బండ్ ఆక్రమణకు గురైన స్థలాన్ని మురళీధర్‌రావు పరిశీలించారు. ఎవరైనా కబ్జాలకు పాల్పడితే వదిలి పెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపాల్, నవీన్ రాజు, ఆయూబ్, మడిపెల్లి కృష్ణ, మీసాల ప్రకాశ్, కార్పొరేటర్లు ముష్కమల అరుణ సుధాకర్, పల్లం పద్మ, రవి, సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ వసీం, సంపత్ కుమార్, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.








## లింగగిరి గ్రామాన్ని సందర్శించిన డిఎల్‌పివో

**చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**



మండలంలోని లింగగిరి గ్రామాన్ని డిఎల్‌పివో రాజీవ్‌కుమార్ గురువారం సందర్శించారు. గ్రామపంచాయతీలో రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే పల్లె ప్రకృతి వనం నర్సరీ డంపింగ్ యార్డు బృహత్ పల్లెవనం వంటి వాటిని పరిశీలించి అభివృద్ధి పనులపై ఆరా తీశారు. పారిశుద్ధాన్ని నిర్మూలించి గ్రామాన్ని ఆదర్శంగా నిలపాలన్నారు. అలాగే గ్రామంలోని శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయాన్ని చేరుకొని స్వామివారి దర్శించుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి శ్యాంప్రసాద్, డీఎల్పివోకు శాలువా కప్పి సన్మానించారు. అంతకు ముందు డీఎల్‌పివో చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయానికి చేరుకొని ఓటర్ ప్రక్రియ ఎన్నికలకు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా రేగటి రాజబాబుకు ఘన సన్మానం

**మల్హర్‌రావు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్‌రావు మండలం రుద్రారం గ్రామంలోని విజ్ఞానజ్యోతి విద్యామందిర్ కరస్పాండెంట్ రేగటి రాజబాబును ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా గుర్తించి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతుల మీదుగా శాలువా, మెమెంటోతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, ట్రస్మా నాయకులు, కరస్పాడెంట్‌లు, ఉపాధ్యాయ బృందాలు, పాల్గొన్నారు.



# వంతెన ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

**బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే**



**పోచమ్మ మైదాన్, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త**

నయీం నగర్ రహదారిపై నిర్మిస్తున్న వంతెన ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే అన్నారు. నయీం నగర్‌లో నిర్మిస్తున్న వంతెన తుదిదశ పనులను కమిషనర్ గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 9న ముఖ్యమంత్రి వంతెనను ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చే అవకాశం ఉన్నందున పెండింగ్‌లో ఉన్న ఫర్నిషింగ్ పనులతో పాటు సుందరీకరణ పనులను నేటితో పూర్తి చేయాలన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ చాడ స్వాతి, ఎస్ఈ రాజయ్య, హెచ్ఓ రమేష్, ఏఈ సరిత పాల్గొన్నారు.

# దళిత ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**టేకుమట్ల, సెప్టెంబర్ 05, ప్రభాతవార్త**

డాక్టర్ సర్వేపల్లి రాధా కృష్ణ జయంతిని పురస్క రించుకిని టేకుమట్ల మండలంలో మాతృశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దళిత ఉపా ధ్యాయని, ఉపా ధ్యాయులకు ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాతృశ్రీ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ మట్లాడుతూ మాతృశ్రీ సంస్థ నుండి అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుంది. దాంట్లో భాగంగా రోజు అనేక క్లిష్ట పరిస్థితులు ఒడిదుడుకుల ఎదుర్కొని సమాజంలో ఉపాధ్యాయులుగా స్థిరపడి అందరికి ఆదర్శప్రాయంగా ఉన్నందుకు వారిని మార్గదర్శకంగా తీసుకోని యువత ముందు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాఘవరెడ్డిపేట పీజి హెచ్ ఎం పద్మ కే సుధాకర్ ఏం సదయ్య గంపల ప్రవీణ్ అంబేద్కర్ యువజన సంఘం సీనియర్ నాయకులు శాస్త్రల కిరణ్ అంబాల సుమాన్ అందే కుమార్, గడ్డం తిరుమలేష్ మరపల్లి రాజకుమార్ సీనియర్ జర్నలిస్ట్ కొండ్ర రమేష్,ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు రేణుకుంట్ల శంకర్ బొజ్జపల్లి ప్రభాకర్ సోమిడి తిరుపతి మాతృశ్రీ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ దాసారపు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షానికి కూలిన వృద్ధురాలి ఇల్లు సహాయం కోసం ఎదురుచూపు



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

మండలంలోని దండేపల్లి గ్రామములో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి దండేపల్లి గ్రామానికి చెందిన వృద్ధురాలు గడ్డం రామక్క గత 10 ఏండ్ల క్రిందట గుడిసెలో ఉంట్టున్న క్రమములో తనకు వచ్చిన పించన్‌తో కొంత ఆదాయాన్ని కూడా బెట్టుకొని ఈ మధ్య రేకులు వేసుకొని ఉంట్టున్న క్రమములో కూలిపోవడం బాధకరమని అన్నారు. ఇంద్రనగర్, దండేపల్లి తదితర గ్రామాల్లో భారీ వర్షానానికి రేకుల ఇండ్లు కులగా బాధితులు ఆర్తనాదాలు మిన్నంటాయి. రామక్క అతి పెదరికములో ఉండగా ప్రభుత్వ సంబంధిత అధికారులు తక్షణ సహాయం అందించాలని గ్రామస్థులు తెలిపారు. బియ్యం బట్టలు మొదలైనవి పాడవ్వగా దాదాపు రూ.50వేల నష్టం కలిగిందని గడ్డం రామక్క తెలిపారు.

# ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా ఏర్పాటు

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:**

ఎల్కతుర్తి మండలం దామేరా చింతలపల్లి వల్బాపూర్ తదితర గ్రామాలలో ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు గ్రామపంచాయతీ కార్యదర్శి గంగిరెడ్డి సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులను పూలమాలలు, శాలువాలతో సన్మానం చేశారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు బొంకూరి సుధాకర్, సుంకనపల్లి రవీందర్, కరోబర్ కుడితాడి రవి, నాయకులు బొంకూరి కార్తీక్, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా స్వర్గం రమేష్

**టేకుమట్ల, సెప్టెంబర్ 05, ప్రభతవార్త**



టేకుమట్ల మండలంలోని రాఘువరెడ్డిపేట ఎంపిపి ఎస్ పాఠశాలకు చెందిన స్వర్గం రమేష్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఎంపికైనారు. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి కలెక్టర్‌లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. అందులో భాగంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా టేకుమట్ల మండలం నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయనిగా ఎన్నికైన స్వర్గం రమేష్ ఎంఆర్‌పిఎస్ రాఘువరెడ్డిపేట ఎస్‌జిటిని కలెక్టర్ రాహుల్‌శర్మ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు జెడ్పిసిఈఓ జిల్లా విద్యాశాఖ అధికారి ముద్దమల్ల రాజేందర్, చేతుల మీదగా శాలువా పూలమాలలతో ప్రశంస పత్రం మేమెరడంతో ఘనంగా సత్కరించారు.

# విద్యార్థుల ఉన్నత భవితకు సోపానం గురువు

**ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు**

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

*జనగామ ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో గురువారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధ్యక్షతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్‌తో కలిసి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురు పూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉపాధ్యాయుల దినోత్సవ కార్యక్రమం స్ఫూర్తి పొందడానికి ఎంతగానో దోహద పడుతుందని, తల్లిదండ్రులు మొదటి గురువులని అన్నారు. కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ స్మరించుకుంటూ అందరికీ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. బడిబాట నిర్వహించి వివిధ కారణాలతో బడి మానేసిన విద్యార్థులను గుర్తించి వారిలో స్ఫూర్తిని నింపి ఉన్నంతంగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులు మరింతగా ముందుకు తీసుకెళ్లాలన్నారు. నవంబర్‌లో జరిగే నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే పరీక్షలు ఉత్తీర్ణత సాధించే దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. విద్యాబోధన అనేది సవాల్‌తో కూడుకున్నదని, సహనం, ఓర్పు, సమయస్ఫూర్తి కలిగి ఉండాలని, ప్రతి విద్యార్థిని ఉన్నత విలువలతో చదివించాలన్నారు. అనంతరం జిల్లాలోని వివిధ పాఠశాలలకుచెందిన 75 మంది సేవలను గుర్తించి 28 మంది స్కూల్ అసిస్టెంట్లు, 30 మంది ఎస్‌జిటిలతో పాటు కస్తూర్బా, జ్యోతిభా పూలే, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల, ఉపాధ్యాయులు 18 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయగా వారందరిని కండువాతో సత్కరించి మెమోంటోలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మున్సిపాలిటీ 3 వార్డు కౌన్సిలర్ పగిడిపాటి సుధ, డిఇఓ రాము, కర్నల్ నరేందర్ రెడ్డి, గంటా రవీందర్, డిపిఓ స్వరూప, డిఆర్డీఏ వసంత, డిఏఓ రామారావు నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గుట్కాలు పట్టివేత

*జనగామ ప్రతినిధి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

దేవరుప్పుల మండలం కేంద్రంలో గురువారం పలు దుకాణాల్లో దేవరుప్పుల ఎస్ఐ సృజన్ కుమార్ తమ సిబ్బందితో తనిఖీలు నిర్వహించారు. తమకు అందిన సమాచారం మేరకు బాబు నవీన్ అనే వ్యక్తి గృహంలో తనిఖీ చేయగా సుమారు 19వేల రూపాయల ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తెలిపారు. ఎవరైనా గుట్కా తంబాకు అమ్ముతూ పట్టుబడితే వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ యాకేష్ పాల్గొన్నారు.

## విరాళాల సేకరణ

*రఘునాథపల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలో నష్టపోయిన ప్రజలను ఆదుకునేందుకు గురువారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి ముఖ్యమంత్రి సహాయ నిధికి అందజేసేందుకు వ్యాపార, వాణిజ్య సముదాయాల్లో విరాళాలు సేకరించారు. బాధితులను ఆదుకునేందుకు విరాళాల సేకరణ చేపట్టినట్టు తెలిపారు. వరద బాధితుల్ని ఆదుకునేందకు ప్రతి ఒక్కరూ సాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పేర్ని ఉషారవి, కాంగ్రెస్ మండల నాయకులు తోటకూరి రమేష్ యాదవ్, జిడికంటి రాజకుమార్, గుగులోత్ కొమురెల్లి, మహమ్మద్ యాకూబ్ పాషా, కడారి రవి తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా గురుపూజోల్సవ వేడుకలు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని పలు పాఠశాలల్లో గురుపూజోత్సవ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగ జరిగాయి. ఈ మేరకు స్థానిక సిద్దార్థ గురుకుల హైస్కూల్లో విద్యా సంస్థల చైర్మన్ కంది గోపాల్‌రెడ్డి సర్వేపల్లి రాధకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం అండెం కరుణాకర్‌రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**-జాగృతి విద్యానికేతన్ స్కూల్లో....**

స్థానిక జాగృతి విద్యానికేతన్ స్కూల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ, సర్వేపల్లి రాధకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం గోదాదేవి, ఉపాధ్యాయులు శిరీష, గీత, రాధిక, కవిత, సృజన, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలను మోడల్ పాఠశాల కస్తూర్బా గురుకులంలో ఈ వేడుకలు నిర్వహించారు.



## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు అన్నారు. మండల కేంద్రం ప్రభుత్వ హైస్కూల్‌లో గురువారం సర్వేపల్లి రాదకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా దుగ్గొండి పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. విద్యార్థులకు తల్లిదండ్రులు జన్మనిస్తే ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి భవిష్యత్ మార్గాలను చూపిస్తారన్నారు. విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయన్నారు. విద్యార్థులు అనుకున్న గమ్యం నెరవేరాలంటే నిరంతరం శ్రమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎలుగొండ రామస్వామి, పోలీసులు వెంకటేశ్వర్‌రావు, రంజిత్‌కుమార్, సరిత, నాగరాజు, రవీందర్, రవికుమార్, పూర్ణచందర్, ఉపాధ్యాయులు ఎస్‌కే అహ్మద్, ఎండి. అజీజ్, సుశీల, విజయలక్ష్మి, జనార్ధన్, సంధ్యారాణి, మహేష్, రజిని, జుమ్మలాల్, రవికుమార్, కరుణ, అరుణ, శ్రీనివాస్, సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని మల్లంపల్లి హైస్కూల్‌లో ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సర్వేపల్లి రాదకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, రావుల దేవేందర్, మహేంద్రనాద్, రఘునాథం, కిషన్, సుధాకర్, స్వప్న, పద్మశ్రీ, నిర్మళ, లింగమూర్తి, నగేష్, రాజేష్, అమ్మఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు జరిత, పాల్గొన్నారు. కాగా మండలంలోని మహ్మదాపురం హైస్కూల్‌లో ఉపాధ్యాయుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. చిత్రపటాపానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు కాళిదాస్, ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిళ, ఇంద్రసేనారెడ్డి, రమేష్, మన్నెం బాబు, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## మాచర్ల యోసెబుకు జంగా నివాళి

*ప్రభాతవార్త- సుబేదారి:*



టేకులగూడెం ముద్దుబిడ్డ మాచర్ల యోసెబుకు అలియాస్ జగన్ ప్రార్ధీవ దేహానికి జంగారాఘవరెడ్డి నివాళ్లర్పించారు. 40 సంవత్సరాలు విప్లవ పార్టీలో కేంద్ర కమిటీ సభ్యుడిగా ఎదిగి దేశంలో ఉన్నటువంటి పేద ధనిక సమానత్వంగా జీవించాలని పోరాడిన నాయకుడన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ఆయన ప్రగాడ సానుభూతిని వ్యక్తం చేశారు.

## నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు : ఎస్ఐ సతీష్

*బచ్చన్నపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

గణేష్ మండపాల ఏర్పాటుకు స్థానిక పోలీసు స్టేషన్‌లో తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని బచ్చన్నపేట ఎస్ఐ సతీష్ అన్నారు. ప్రజలు నడిచే దారిలో ఇరుకైన వీధుల్లో విగ్రహాలు ఏర్పాటు చేయరాదని, మండపం వద్ద కనీసం ముగ్గురు వాలంటీర్లు 24 గంటలు అందుబాటులో ఉంటూ గణేష్ మండపం వద్ద నిర్వహించే వాలంటీర్ల పేర్లను మండపం వద్ద ఒక పుస్తకంలో పేరు నమోదు చేయాలన్నారు. మండపాలు గాలి వానకు కూలిపోకుండా పక్బందీగా నిర్మించాలన్నారు. మండపంలో ఎలాంటి మండే పదార్థాలు, టపాసులు ఉంచరాదన్నారు. మండపం పక్కన డ్రమ్ములో నీటిని అందుబాటులో ఉంచాలన్నారు. మండపం వద్ద కేవలం చిన్నపాటి రెండు బాక్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. డిజెలకు అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపం ఏర్పాటు చేసిన స్థలం యజమాని అనుమతి, విద్యుత్ శాఖ, వారి అనుమతి తప్పకుండా తీసుకోవాలన్నారు. మండపం వద్ద మద్య పానీయాలు, జూదం, ఎదైనా ఇతర చట్టవిరుద్ధమైన సంఘ వ్యతిరేక పనులకు అడ్డగా ఉపయోగించరాదన్నారు. అత్యవసర సమయంలో100కు డయల్ చేయాలని సూచించారు.

## వరదబాధితులను ప్రభుత్వం ఆదుకోవాలి

*కురవి,సెప్టెంబర్5,ప్రభాతవార్త*



గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లాలో వరదలు సంభవించి ప్రాణ, ఆస్తినష్టంతో పాటు సర్వం కోల్పోయి నిరాశ్రయులైన గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు అనేక గిరిజనుల తండాలకు నీళ్లు ప్రవేశించడంతో గిరిజన ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. పలు తండాకు వెళ్లే రోడ్లు, కల్వర్టులు ధ్వంసం అయ్యాయని దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందన్నారు. వరదలకు మృతిచెందిన వారికి రూ. 25లక్షలు, పంటనష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.లక్ష నష్ట పరిహారాన్ని అందజేయాలన్నారు. తండాల్లో వైద్యశిభిరాలు ఏర్పాటు చేయాలన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతి పదికన చర్యలు తీసుకోవాలని గిరిజనులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## గొర్రెకాపరులకు బాలరాజ్ యాదవ్ పరామర్శ

*దేవరప్పుల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలో నాలుగు రోజుల క్రితం కురిసిన వర్షాలకు వాగులో గొర్రెలు కొట్టుకుపోయిన బాధితులను తెలంగాణ రాష్ట్ర మాజీ గొర్రెల మేకల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్ బాధితులు పరామర్శించి వారిని ఓదార్చారు. వరదలో కొట్టుకుపోయిన మేకలు, గొర్రెలకు నష్టపరిహారం బాధితలకు నష్ట పరిహారం చెల్లించాలని ఆయన అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ నక్క రమేష్, బిఆర్ఎస్ పార్టీ కడవెండి గ్రామశాఖ అధ్యక్షులు తాటిపల్లి మహేష్, ఆలకుంట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారంకై ఎంసిపిఐ(యు)సమరబేరి

*నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

ప్రజా సమస్యల పరిష్కారంకై ఎంసిపిఐ(యు) సమరబేరి మోగించిందని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి అన్నారు. పట్టణ పరిధిలోని మాదన్నపేట గ్రామంలో ఎంసిపిఐ(యు) నేతలు గురువారం పర్యటించి డ్రైనీజి వ్యవస్థను పరిశీలించి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని వెంటనే తొలగించాలని, గ్రామంలో అనేక రోజులుగా వీధిలైట్లు వెలగడం లేదన్నారు. వీధి లైట్లు లేకపోవడం మూలంగా రాత్రివేళల్లో విషపురుగులు వచ్చి ప్రజలకు




ప్రమాదం వాటిల్లే అవకాశం ఉందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సీజినల్ వ్యాదులు ప్రబులుతున్న క్రమంలో గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, గ్రామపంచాయతీ సిబ్బంది, స్పెషల్ ఆఫీసర్లు చొరవ తీసుకొని గ్రామాల్లో ఈగలు, దోమలు రాకుండా బ్లీచింగ్ ఫౌండర్ చల్లడం, శానిటేషన్ కార్యక్రమాలు త్వరితగతిన పూర్తి చేయాలని తద్వారా ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని వారు కోరారు. ఏఎన్ఎం ప్రజలకు అందుబాటులో ఉండాలని, ఐదారు గ్రామాల ఇన్చార్జి ఇవ్వడం మూలంగా వారికి సమయం సరిపోవడం లేదన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు కేశెట్టి సదానందం, మాజీ సర్పంచ్ కర్నె సాంబయ్య, ఆకుల రాజేందర్, కందికొండ సాంబయ్య, గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు.

## సమాజ సేవకుడు బెజ్జంకి ప్రభాకర్‌కు సన్మానం

*నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



నర్సంపేట పట్టణానికి చెందిన సమాజ సేవకుడు స్వయం కృషి సంస్థ నిర్వాహకులు బెజ్జంకి ప్రభాకర్‌ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విజ్‌డమ్ పాఠశాల యాజమాన్యం సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సయ్యద్ జావీద్ మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణకు, బాలల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ బాలలకు నిరంతర సేవలు అందిస్తున్నందులకు గుర్తుగా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా బాలలచే సన్మాన కార్యక్రమం చేస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంల పాఠశాల నిర్వాహకులు సయ్యద్ జహంగీర్, ప్రిన్సిపాల్ నాజిమా, ప్రీస్కూల్ ప్రిన్సిపాల్ సుల్తానా, వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్, ఉపాధ్యాయ సిబ్బంది హారిక, సూపర్‌వైజర్ రాజు, రిటైర్డ్ తెలుగు పండిట్ కృష్ణారావు, బాలబాలికలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వైద్యా ఆరోగ్య శాఖ అధికారి

*నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని బానోజిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజీపేట వెంకటరమణ ఆకస్మికంగా తనిఖీ చేసి నేషనల్ హెల్త్ ప్రోగ్రామ్ మీద విచారించారు. అదేవిధంగా జ్వర పీడితుల గూర్చి ఆరా తీసి డెంగ్యూ జ్వరాల నియంత్రణ గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించి ప్రతి శుక్రవారం డ్రైడేను విధిగా పాటించి ప్రతి గ్రామ వైద్యసిబ్బంది అందుబాటులో ఉండి వ్యాధుల నియంత్రణ చేసి తగిన



చికిత్సను అందించి పారిశుద్ధ్య పనులను సక్రమంగా గ్రామపంచాయతీ సిబ్బంది చేసేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య అధికారి డా.అరుణ్‌చంద్ర, డిప్యూటి డెమో అనిల్‌కుమార్, హెల్త్ సూపర్వైజర్ రామలింగయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత పాటించండి

*నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ కమీషనర్ ఈసంపెల్లి జోనా తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలను రోగాల భారి నుండి రక్షించేందుకు మున్సిపల్ సిబ్బంది కృషి చేస్తున్నారని పట్టణంలో పారిశుద్ధ్య నిర్మూళన దోమల నివారణ మురికికాల్వల శుభ్రత లాంటి పనులను ప్రతి రోజు చేయిస్తున్నామన్నారు. రాభోయే మూడు రోజుల్లో వర్షాబావ పరిస్థితులు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పట్టణంలో లోతట్టు ప్రాంతమైన ఎన్‌టిఆర్ నగర్ వార్డులను క్షేమంగా ఉంచేందుకు ఎమ్మెల్యే సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పారిశుద్ధ్య నిర్మూళనపై ప్రత్యేక దృష్టి పెట్టి ఎలాంటి వ్యాదులు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్న మున్సిపల్ సిబ్బందికి పట్టణ ప్రజలు అందరు సహకరించాలని కోరారు.

## తీసుకున్న అప్ప గోరంతా- సహకార సంఘంలో అప్ప కొండంత

**-లబోదిబోమంటున్న బాధిత రైతు**

**-తనకుప్రభుత్వం న్యాయం చేయాలని అన్నదాత ఆవేదన**

*నల్లబెల్లి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



అందరికి అన్నం పెట్టే అన్నదాతలకు నల్లబెల్లి ప్రాథమిక సహకార సంఘం కుచ్చుటోపి పెట్టిన సంఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ రైతు సహకార సంఘంలో 30వేల రూపాయలు తీసుకుంటే ఆ అప్పుకు ఏకంగా రెండులక్షల 5వేల రూపాయలుగా సహకార సంఘంలో కనిపించడంతో ఆ అన్నదాత హవాక్కయిన సంఘటన మండలంలోని దస్తగిరిపల్లి గ్రామలో చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం 2017 దస్తగిరిపల్లి గ్రామానికి చెందిన ఎల్లబోయిన మల్లయ్య అనే రైతుకు రెండు ఎకరాల వ్యవసాయ భూమి ఉంది దీనిపై సమీప మండల కేంద్రంలోని గ్రామీణ వికాస్ బ్యాంక్‌లో అప్పు ఉన్నప్పటికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 2017 సెప్టెంబర్‌లో 30వేల రూపాయల వ్యవసాయ రుణం తీసుకున్నట్లుగా బాధిత రైతు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో బ్యాంకుతో పాటు నల్లబెల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో తీసుకున్న అప్పు డబ్బులు మొత్తం కలిస్తే సైతం ప్రభుత్వం రైతులకు అందించే రుణమాఫీకి అర్హుడైనప్పటికి సొసైటీలో జరిగిన తప్పిదం అవకతవకలతో ఆ రైతు రుణం, మాఫీ కాకుండా పోవడంతో బాధిత రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇదిలా ఉండగా సహకార సంఘం వద్దకు వెళ్లి సిబ్బందిని తాను తీసుకున్న రుణం తాలుకు అప్పుకు సంబందించిన పత్రాలు ఇవ్వమని కోరడంతో సిబ్బంది ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో ఏకంగా 30వేలకు గాను 2లక్షల 5వేల అప్పు ఉన్నట్లుగా కనిపించడంతో ఆ రైతు హవాక్కవ్వడంతో పాటు ఆందోళనకు గురయ్యాడు. దీనిపై సంబంధిత సిబ్బందిని ఏంటి ఇలా జరిగిందని అడిగినప్పటికి పట్టించుకునే నాథుడు కరువయ్యాడని ఆ రైతు పేర్కొన్నాడు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు తనకు న్యాయం చేయడంతో పాటు తనకు ఇచ్చిన అప్పు గోరంతకు కొండంత అప్పుగా చూపించిన అధికారులు, సిబ్బందిపై చర్య తీసుకోవడంతో పాటు తనకు రాష్ట్ర ప్రభుత్వం అందించే రుణమాఫీని అందేలా చూడాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

## వెలగని వీధి లైట్లు... పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి

*ఖానాపురం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

గత ఆరు నెలలుగా మా గ్రామంలో వీధి లైట్లు వెలగడం లేదని పంచాయతీ కార్యదర్శికి పలుమార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మండలంలోఇన రంగాపురం గ్రామ శివారులోని గిరిజనులు తమ గోడును వెల్లబుచ్చుకుంటున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం దాదాపుగా ఆరు నెలలుగా వీది లైట్లు వెలగడం లేవని పంచాయతీ అధికారులకు తెలిపినా పట్టించుకోక పోవడంతో మాతండావాసులమందరం చీకటిలోనే రాకపోకలు కొనసాగిస్తున్నామని అన్నారు. అధిక వర్షాల వల్లా రోడ్లపై ఏం ఉన్నాయో ఏంటో తెలియక చాలా ఇబ్బందులకు గురవుతున్నామని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామంలో వీధి లైట్లు వెలిగేలా చేయగలరని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బీ.నర్సింహా, బద్రు, శ్రీనివాస్, గులోతు పంతులు, మూర్తి, కొమురయ్య, యాకయ్య, సదయ్య, రవీందర్‌లు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా సిబ్బంది రిజిస్టర్, ఫార్మసిస్టు గదిని, మందుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కాలం చెల్లిన మందులను ఉంచవద్దన్నారు. గ్రామాల్లో డెంగ్యూ, చికెన్‌గున్యా, మలేరియా వ్యాదులు రాకుండా సిబ్బంది ప్రజలకు అవగాహన పరచాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యా భారిన పడకుండా కాల్చి వడపోసిన నీరు త్రాగాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. మన ఇంటి చుట్టు గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. మన ఇంటి చుట్టు పలిగిన పెంకులు, సీసాలు, కొబ్బరిచిప్పలు సీసాలు ఉంచుకోవద్దన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్‌రాజ్, సీహెచ్‌వో సలోమి, పీఎచ్ఎన్ మనోజ, హెచ్ఈవో సంధ్యారాణి, స్టాఫ్ నర్సు సబిత, మంజుల, ఫార్మసిస్టు విజయలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఎయిడ్స్‌పై అవగాహన పెంపొందించుకోవాలి

**-డాక్టర్ శ్రావణ్**

*నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన పెంపొందించు కోవాలని పట్టణంలోని మూడవ సబ్‌సెంటర్ పల్లె డాక్టర్ శ్రావణ్‌కుమార్ అన్నారు. గురువారం స్థానిక ఆసుపత్రిలో హెచ్ఐవి ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఎయిడ్స్ వ్యాదిపై అవగాహన పెంపొందించుకోవాలని ఎయిడ్స్ అనేవి అంటువ్యాది కాదని అన్నారు. ఎయిడ్స్ రోగులను ఆదరించాల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా ప్రస్తుతం వర్షాలు అధికంగా కురుస్తున్నందున ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటించి రోగాల భారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో వైద్య శిబిరాలు

*చెన్నారావుపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని పలు గ్రామాల్లో గురువారం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసినట్లు వైద్యాధికారి డాక్టర్ సరోజ తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలోని చెన్నారావుపేట, ఉప్పరపల్లి, గురిజాల, పుల్లయ్యబోడుతండా, బాలునాయక్‌తండాలో గురువారం వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణి చేశారు. జ్వర పీడితుల నుండి రక్తనమూనాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్లు రామెల్, కీర్యా, ఎంఎల్‌హెచ్‌పిలు సహజ, భవాని, దయకుమారి, యమున, సురేందర్, లింగమూర్తి, సారియా, రమ, పుష్ప, రాజకుమారి, కాంతి, శ్వేత, సరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# నల్లనేలపై ఉద్యమించిన ఎర్ర సూర్యుడు కొమురయ్య



*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*

బొగ్గు గని నేలపై కార్మిక హక్కుల సాధనకై ఉద్యమించిన ఎర్ర సూర్యుడు కార్మిక నేత మనుబోతుల కొమురయ్య అని భూపాలపల్లి ఏరియా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) బ్రాంచీ కార్యదర్శి మోటపలుకుల రమేష్ అన్నారు. భూపాలపల్లి పట్టణంలోని కొమురయ్య భవన్‌లో గురువారం కొమురయ్య 28వ వర్ధంతి వేడుకలు కేటికే 5వ గని ఫిట్ కార్యదర్శి దోర్నాల తిరుపతి అధ్యక్షతన నిర్వహించగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా భూపాలపల్లి ఏరియాలోని గనులు, డిపార్ట్‌మెంట్‌ల వద్ద జయంతి వేడుకలు నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మనుబోతుల కొంరయ్య ప్రాథమిక విద్యను అభ్యసిస్తున్న క్రమంలో బొగ్గు గని కార్మికుల కష్టాలను కల్లారా చూసి చలించపోయిన వ్యక్తి అని అన్నారు. 44 ఏళ్ల పాటు సింగరేణిలో పనిచేస్తూ గని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేశారని అన్నారు. సింగరేణిలో కాంట్రాక్ట్, ప్రవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపట్టి కార్మికుల సమస్యలను సాధించటం జరిగిందన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాతంగి రాంచందర్, గురిజేపల్లి సుధాకర్‌రెడ్డి, ఎండి ఆసీఫ్‌పాష, నారాయణమూర్తి, తిరుపతిరెడ్డి, ప్రకాష్, కుమారస్వామి, నాగేంద్రబాబు, ఎన్ సత్తి, రాజేందర్, టి రమేష్, సిహెచ్ రాంచందర్, ఎం రజనీకాంత్, బి వీరన్న, జీ శ్రీనివాస్, సదయ్య, నూకల చంద్రమౌళి, పి శ్రీనివాస్, తాళ్ల పోషం, ఎన్‌రమేష్, ఎం విజేందర్, ఎల్ శంకర్, రవికుమార్, డి శ్రీనివాసులు పాల్గొన్నారు.

## సంఘమిత్రలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



సర్వేపల్లి రాధాకృష్ణన్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సంఘమిత్ర డిగ్రీ కాలేజి ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ అన్నారు. గురువారం ఉపాధ్యాయ దినోత్సవంను పురస్కరించుకొని పట్టణంలోని సంఘమిత్ర డిగ్రీ కాలేజిలో కరస్పాండెంట్ గుర్రపు రవీందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠాలు బోధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సెప్టెంబర్ 5న జన్మించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉన్నత విధ్యను అభ్యసించి ఉపాధ్యాయునిగా, ఉపరాష్ట్రపతిగా, రెండవ రాష్ట్రపతిగా ఎన్నో పదవులను అలంకరించారని, ఆయన ఆశయాలను విద్యాలందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. అనంతరం కళాశాల లెక్చరర్లను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్‌లు మొగిలి, నరేందర్, రాజేష్, ఆనంద్, రవీందర్, నరేష్, ప్రవీణ్, రాజు, మమత, అనూష తదితరులు పాల్గొన్నారు.

## బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలి

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ దగ్గర ఆర్టీసి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని బీసీ సంఘం నాయకులు బీమనాదుని సత్యనారాయణ డిమాండ్ చేశారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ అంబేద్కర్ సెంటర్ వద్ద ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికుల కోసం బస్ షెల్టర్ లేనందున ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని, ఈ విషయంలో కలెక్టర్, ఎంఎల్ఎ చొరవ చూపాలని కోరారు. నాయకులు రాజన్నగౌడ్, సంపత్‌యాదవ్, శ్రీను, వాసు తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డ కేసులో మాజీ సీఎం కోర్టుకు గైర్హాజరు

### మరికొంత మంది తరపున న్యాయవాదుల హాజరు

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*

మేడిగడ్డ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై జరిగిన అవినీతిపై గురువారం తెలంగాణ రాష్ట్ర మాజీ సీఎం కేసీఆర్‌తో పాటు మరో ఏడుగురు భూపాలపల్లి జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు హాజరు కావాల్సి ఉంది. కాగా గురువారం మాజీ సీఎం కేసిఆర్, మాజీ మంత్రి హరీష్‌రావు, అధికారులు రజత్‌కుమార్, స్మిత సబర్వాల్, హరిరాం, శ్రీధర్‌లో పాటు మెగా కృష్ణారెడ్డి, ఎల్‌అండ్‌టి కంపనీ ఎండి సురేష్‌కుమార్‌లు హాజరు కావాలని భూపాలపల్లి కోర్టు నోటీసులు జారీ చేయగా 8 మందికి నోటీసులు చేరాయి. కాగా గురువారం మాజీ సీఎం కేసిఆర్, స్మిత సబర్వాల్ తరపున వారి వాదనలు వినిపించేందుకు అప్పిరియన్స్ కాలేదు. మాజీ మంత్రి హరీష్‌రావు తరపున అడ్వకేట్లు లలితరెడ్డి, సుకన్యలు, మెగా కృష్ణారెడ్డి, రజత్‌కుమార్, ఎల్‌అండ్‌టి ఎండి సురేష్‌కుమార్ తరపున సుప్రీంకోర్టు అడ్వకేట్లు అవదాని, శ్రావన్‌కుమార్, ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ హరిరాం, శ్రీధర్ తరపున అడ్వకేట్ నరసింహారెడ్డి అప్పియరెన్స్ అయినారు. విచారణ చేపట్టిన అనంతరం తిరిగి అక్టోబర్ 10న కోర్టుకు మాజీ సీఎం కేసిఆర్, స్మిత సబర్వాల్‌లకు ఫ్రెష్ సమన్లు ఇవ్వాలని ఆదేశించారు.

## కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల పంపిణీ

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణ, రూరల్ మండలంలో కళ్యాణలక్ష్మి, షాదిముభారక్ లబ్ధిదారులకు గురువారం ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయంలో చెక్‌లను గండ్ర సత్యనారాయణరావు పంపిణీ చేశారు. భూపాలపల్లి పట్టణ, రూరల్‌కు చెందిన 62 మందికి చెక్‌లను పంపిణీ చేసిన అనంతరం పేద ప్రజలకు ప్రభుత్వం అండగా ఉంటుందని, నేరుగా లబ్ధిదారులకే చెక్‌లను అందజేస్తున్నామన్నారు. ఈపథకం ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన అనంతరం మహిళలకు ఆర్టీసి బస్‌లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, రైతులకు రుణమాఫీ చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, కాంగ్రేస్ నాయకులు చల్లూరి మదు, సుంకరి రాంచందర్, క్యాతరాజు సాంబమూర్తి, ఇస్లావత్ దేవన్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాకర్షక బుట్టలపై రైతులకు అవగాహన

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి జిల్లాలోని గణపురం మండలంలో సేవా స్పూర్తి ఫౌండేషన్, వ్యవసాయ శాఖ ఆద్వర్యంలో సంయుక్తంగా భారతీయ వరి పరిశోధన సంస్థ అభివృద్ధి చేసిన లింగాకర్షక బుట్టల వినియోగంలో వరిసాగు చేసే అభ్యుదయ రైతులకు అవగాహన కల్పించారు. మొగిపురుగు పర్యవేక్షణ, నియంత్రణ కోసం నెమ్మదిగా విడుదల చేసే ఎర కల్గిన లింగాకర్షక బుట్టలను రైతుల పోలాల్లో పెట్టడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఎం విజయభాస్కర్, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్ రైతులకు పలు సూచనలు చేశారు. ఖరీఫ్‌లో మొగిపురుగు ఉదృతి ఎక్కువగా ఉండే అవకాశం ఉన్నందున ఈ పురుగు వలన గింజ తాలు ఏర్పడి దిగుబడిపై ప్రభావం చూపుతుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని నూతన పరిజ్ఞానంతో లింగాకర్షక బుట్టలను అభివృద్ధి చేయటం జరిగిందన్నారు. ఇవి పంటకాలం మొత్తం పురుగుల ఉదృతి తెలుసుకోవటం కోసం నివారణ కోసం వాడవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తిరుపతిరెడ్డి, రాంబాబు, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


జయశంకర్ వార్త

జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హార్‌రావు, రేగొండ

## అడిషినల్ ఎస్పీని కలసిన ఫోటో గ్రాఫర్స్

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు గురువారం జిల్లా అడిషినల్ ఎస్పీ బోనాల కిషన్‌ను మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానం చేశారు. భూపాలపల్లి ఎస్ఐ విధులు నిర్వహించిన బోనాల కిషన్ ఉన్నత పదవులను ఆదిరోహించి జిల్లా అడిషినల్ ఎస్పీగా పదోన్నతిపై వచ్చిన సందర్భంగా నాయకులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అద్యక్షులు ఎండి రఫీ, కోశాధికారి నూతల రవికుమార్, నేరేళ్ల శ్రీనివాస్, ఉపాద్యక్షులు గోపరాజు రాజు, మండల కోశాధికారి ఆముదాల మహేందర్, కోరే సదానందం, మల్లేష్, ఇమ్రాన్, తోట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## లారీ యజమానులకు డ్రైవర్‌లకు అవగాహన సదస్సు

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*



ట్రాఫిక్ నియమ నిభందనలు తప్పకుండా లారీ యజమానులు పాటించాలని భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు కోరారు. లారీ యజమానుల సంఘం కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సు నిర్వహించగా డీఎస్పీ సంపత్‌రావు పలు సూచనలు చేశారు. రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేస్తున్న లారీల పార్కింగ్‌ను వెంటనే తొలగించాలని, అతి వేగంగా వెళ్లడం, మద్యం సేవించి వాహనాలు నడపటం చేయరాదని సూచించారు. పార్కింగ్ లేని ప్రదేశాల్లో లారీలను నిలపడం మూలంగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రమాదాలకు కారకులైతే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని, వాహనదారులు ఇన్సురెన్స్, లైసెన్స్ కలిగి ఉండాలని, నిభందనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదని డీఎస్పీ సంపత్‌రావు వెల్లడించారు. సీఐ నరేష్‌కుమార్, ఎస్ఐలు సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

*భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త*

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భూపాలపల్లి సింగరేణి ఉన్నత పాఠశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూలమాల వేశారు. అనంతరం ఉపాధ్యాయులను పాఠశాల కరస్పాండెంట్ కావూరి మారుతి శాలువా కప్పి సన్మానించారు. ప్రధానోపాద్యాయులు సూర్యకాంత్, సీనియర్ టీచర్ అన్నమ్మ, స్టాఫ్ సెక్రటరీ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల తలరాతలు మార్చేది ఉపాధ్యాయులే

**-ఘనంగా గురుపూజోత్సవం**

**-ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం**

**-ఎంపి పోరిక బలరాంనాయక్**

మహబూబాబాద్,సెప్టెంబర్5,ప్రభాతవార్త: విద్యార్థుల తలరాతలు మార్చేది ఉపాధ్యాయులేనని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ అధ్యక్షతన నిర్వహించిన గురుపూజోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని కలెక్టర్‌తో కలసి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి అనేది ఉద్యోగం కాదని సేవకు సంబందించిన వృత్తి అన్నారు. ప్రతి



ఉపాధ్యాయులు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఆదర్శవంతమైన సమాజాన్ని నిర్మించుటలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం అన్నారు. ప్రపంచంలో మంచి సమాజాన్ని నిర్మించే అవకాశం ఒక్క ఉపాధ్యాయులకే ఉంటుందన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని ఈ వృత్తిలో ఉన్న మీరు అదృష్టవంతులని ఉపాధ్యాయులను కొనియాడారు. విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు కలెక్టర్‌లు లెనిన్‌వత్స వ్‌టోప్పో, డేవిడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఎంఈవోలు పూల్‌చంద్, రాము, శ్రీదేవి, ఎసిజి శ్రీరాములు, లచ్చిరాం, విజయ్‌కుమారి, పూర్ణచందర్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మా బాధ ఎవరికి చెప్పాలి..?

**- రోడ్డుమీదకు ఒరిగిన చెట్టు**

**- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు**

**- పట్టించుకోని సంబందిత అధికారులు**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్5,ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే సొంత నివాసం వెనుకవైపు, ఎల్‌ఐసి కార్యాలయం ఎదుట రోడ్డుపైనే గత వారం రోజుల నుండి చెట్టు సగభాగం ఒరిగిపోయి ఉందని ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. అయితే వచ్చిపోయే ప్రయాణికులతో పాటు ఎల్‌ఐసి కార్యాలయానికి వచ్చే ప్రజలు, ఎల్‌ఐసి ఉద్యోగులతో పాటు మరో పక్క ఉన్న కంటి ఆసుపత్రికి వచ్చే ప్రజలు, నాగేశ్వర్‌రావు ఆసుపత్రికి వచ్చే ప్రజలు, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు రోడ్డుపై సగభాగం ఒరిగిన చెట్టుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వాపోతున్నారు. ద్విచక్ర వాహనాలపై వచ్చే సమయంలో కళ్లలోకి చెట్టుకొమ్మలు తాకుతున్నాయనే భయాందోళనలో ఉద్యోగస్తులు, ప్రజలు ఉన్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారలు చొరవ తీసుకొని సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు.

## వరద ముంపు ప్రాంత ప్రజలను ఆదుకుంటాం

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

మహబూబాబాద్,సెప్టెంబర్5,ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు వరదముంపు ప్రాంతాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. గురువారం మండలంలోని అయోధ్య, ముడుపుగల్ గ్రామంలో పర్యటించి తెగిపోయిన చెరువు కట్టలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్యపడొద్దని వరదలకు నష్టపోయిన పంటలకు ప్రతి ఎకరానికి రూ.10వేలు అందిస్తామన్నారు. వరద ప్రవాహంలో నెలమట్టమైన కుటుంబాలకు తక్షణమే ప్రభుత్వం తరుపున ఆర్థికసహాయం అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామస్థులు చెరువు ఉప్పొగింనపుపడల్లా వచ్చే వరదకు చిన్నాభిన్నం అవుతున్నామని చెరువు కట్ట ఎత్తుగా నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా ఫోన్‌లో అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

మహబూబాబాద్,సెప్టెంబర్5,ప్రభాతవార్త



పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్స వ్‌టోప్పో అన్నారు. గురువారం మట్టివినాయక ప్రతిమల పంపిణీకి సంబందించిన గోడపత్రికలను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా కృతిమ రంగులు, రసాయనాలు ఉన్న ప్రతిమలతో జల వనరులు, జీవరాశులు కాలుస్యానికి గురై కలుషితం అవుతున్నాయని మట్టివినాయక ప్రతిమలకు ప్రజలు మొగ్గుచూపాలని అన్నారు. కాలుష్యాన్ని నియంత్రించి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, సుభాష్, మున్సిపల్ కమిషనర్‌లు నరేష్‌రెడ్డి, శాంతకుమార్, డిపిఆర్‌ఓ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్‌వత్సవ్‌టోప్పో**

కురవి,సెప్టెంబర్5,ప్రభాతవార్త



వసతిగృహాల్లో ఉండే విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా అధనపు కలెక్టర్ లేనిన్‌వత్స వ్‌టోప్పో అన్నారు. గురువారం మండలంలోని ఏకలవ్య గురుకుల పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వరదముంపుకు గురైన మోద్గులగూడెం గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏకలవ్య పాఠశాలలో విద్యార్థినిలకు నాణ్యమైన భోజనంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. వరద ముంపు ప్రాంతాల్లో సీజనల్ వ్యాదులు ప్రబలకుండా ఆరోగ్య శిభిరాలు ఏర్పాటు చేయాలని వైద్యులను సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో నష్ట నివారణను అంచనా వేసి నివేదికలను అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో వీరబాబు, తహశీల్దారు సునిల్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి నర్సింహరావు, ఎంపివో, వైద్యాధికారి డాక్టర్ విరాజిత, సిహెచ్‌ఓ శ్రీహరి, గౌసిద్దిన్, సుహాసిని, శ్రీధర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల**

## వరద ముంపునకు గురైన పంటలకు పరిహారం అందించాలి

**-సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి**

కురవి,సెప్టెంబర్5,ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు చెరువులు, కుంటలు తెగి ఇసుక మేట వేసి పంటనష్ట పోయిన రైతులకు ఎకరాకు రూ.30వేలు నష్టపరిహారం అందించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేని అతి భారీ వర్షాల కారణంగా అనేక చెరువులకు గండి పడడంతో పొలాల్లో ఇసుక మేట వేయడం వలన చిన్న,సన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయారని మేట వేసిన మట్టిని తీయడానికి భారీగా ఖర్చు కావడమే కాక రెండు పంటలను నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి నష్టపరిహారాన్ని అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కరణం రాజన్న, సమ్మయ్య, వెంకన్న, పొలెపాక వెంకన్న, యాకయ్య, వెంకన్న, చంద్రయ్య, అనిల్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలకు డివిజన్‌లోని విద్యుత్ శాఖకు భారీ నష్టం

మరిపెడ,సెప్టెంబర్5,ప్రభాతవార్త



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు జిల్లాలోని తొర్రూరు డివిజన్ పరిధిలోని విద్యుత్ శాఖకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు కార్పోరేట్ కార్యాలయ చీఫ్ ఇంజనీర్ కే ఎన్ గుట్ట వెల్లడించారు. గురువారం మండలంలోని ఉల్లెపల్లి బీచ్‌రాజుపల్లి, సీతారాంతండాతో పాటు పలు ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. పోల్స్, విరిగిన ట్రాన్స్‌ఫార్మర్‌లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు, డిటిఆర్‌లు వరదలకు దెబ్బతిన్నాయన్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలో మొత్తం 33కెవి, 38స్తంభాలు, 11కెవి, 366స్తంభాలు విరిగిపోయాయన్నారు. 11మీటర్ల స్తంభాలు 400స్తంభాలు రవాణా కావాల్సిందన్నారు. 107ట్రాన్స్‌ఫార్మర్‌లు వరదల్లో మునిగిపోయాయని తెలిపారు. మొత్తంగా సుమారు కోటి వరకు నష్టం వాటిల్లిన్నట్లు తెలిపారు. ఆయన వెంట మధుసూదన్, ఎఈ పావని, సిబ్బంది ఉన్నారు.

## సూదనపల్లిలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

కురవి,సెప్టెంబర్5,ప్రభాతవార్త



జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించు కొని గురువారం మండలంలోని సూదనపల్లి ఎంపియు పిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ధరావత్ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుని పాత్ర కీలకం అని ఉపాధ్యాయుడు లేని సమాజాన్ని మనం ఉహించలేం అన్నారు. అనంతరం ఉపాధ్యాయులను ఘనంగా శాలువాలు, మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజద్‌పాషా, బాలరాజు, సరోజ, సారంగం, శుభ, ప్రగతి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులకు పరిహారం అందించాలి : ఏఐకెఎంఎస్

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు పంటనష్టపోయిన రైతుల పంటలను రైతులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి పరిహారం అందించాలని అఖిల భారత రైతుకూలి సంఘ జిల్లా కోశాధికారి ఆలకుంట్ల సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో చెరువునీటి ఉధృతికి దళితుల పోలాల్లో మేటలు పెట్టి పంటనష్టపోయిన రైతుల పోలాలను సంఘం ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...



.ఆకాల వర్షానికి వచ్చి నీటి ఉధృతితో మండలంలో అనేకమంది రైతుల పంటపోలాలు దెబ్బతిన్నాయన్నారు. మేచరాజుపల్లి గ్రామంలో దళితులకు సంబందించిన దాదాపు 10ఎకరాల పంట తీవ్రంగా దెబ్బతిందన్నారు. నష్టపోయిన రైతులకు ప్రభుత్వం ఎకరాకి రూ. 50వేలతోపాటు ఇండ్లు కొల్పోయిన బాదితులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి జాటోతు బిక్షపతి, ఏఐకెఎంఎస్ నాయకులు నక్క యాకయ్య, దేవేందర్, కొంరయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, శ్రీకాంత్, వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## వరద బాదితులకు అండగా కళాకారుల సంఘం

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామంలోని వరద బాదిత కళాకారులకు రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేసినట్లు జిల్లా జానపద కళాకారుల సంఘం అద్యక్షులు, మండలంలోని రావిరాల గ్రామ నివాసి అక్కెర నాగేంద్రచారీ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ....రాష్ట్ర కళాకారుల సంఘం గౌరవ అద్యక్షులు డా. కెవి రమణాచారీ, రాష్ట్ర అద్యక్షులు వంగ శ్రీనివాస్‌గౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచు లింగయ్య చేతుల మీదుగా గ్రామానికి చెందిన 26మంది కళాకారులకు నిత్యవసర సరుకులు బియ్యం, కందిపప్పు. చింతపండు, కారం పొడిలతోపాటు సబ్బులను అందచేశామన్నారు. ప్రభుత్వం, స్వచ్ఛంధసంస్థలు ముందుకొచ్చి జానపద కళాకారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల అధ్యక్షులు బచ్చలి వెంకన్న, గ్రామ కళాకారులు కత్తుల నాగయ్య, గుండెల రాజు, కత్తుల సాగర్, మండల సావిత్ర, మంగమ్మ, సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుంది

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



పంటనష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని టిపిసిసి రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్ అన్నారు. గురువారం మండలంలోని రాజులకొత్తపల్లి తన స్వగ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి ముజాహిద్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పంటపోలాలను సందర్శించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆకాల వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పంటనష్ట పరిహారం అందించేందుకు చర్యలు తీసుకున్నారన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వమంటెనే రైతుల సంక్షేమకోసం, అభివృద్ధి కోసం పాటుపడేపార్టీ అన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు గ్రామ ఉన్నత పాఠశాలలో గురువారం డా. సర్వేపల్లి రాధకృష్ణ జన్మధినాన్ని పురష్కరించుకుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా ఉపాధ్యాయ దినొత్సవంను నిర్వహించినట్లు పాఠశాల ఎచ్‌ఎం స్వప్న తెలిపారు. అనంతరం విద్యార్దులు ఎచ్‌ఎంతోపాటు ఉపాధ్యాయులను శాలువాలతో న్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్మోహాన్‌రెడ్డి, రామస్వామి, సత్యనారాయణ, సలీం, భవాణి, సుదర్శన్, మోహానచారీ, మురళీ కృష్ణ, వెంకటేశ్వర్లు, యాకయ్య, రంజిత్ కుమార్, నాగరాణి, అమర్, ప్రసాద్‌రావు, వెంకట్రాములు, విద్యార్దులు తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధిత తోటి స్నేహితులకు చేయూత

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

2008..09 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన మండలంలోని రావిరాల వరుద బాదితులైన తమతోటి స్నేహితులకు పలు గ్రామాలకు చెందిన స్నేహితులు తమకు తోచిన విదంగా వారి కుటుంబాలకు ఎంతోకొంత చేయూత అందించాలనే ఉద్దేశ్యంతో నిత్యవసర సరుకులను అందచేసినట్లు స్నేహతుల్లో ఒకరైన బాణాల సంజీవ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...ఆపదికాలంలో ఉన్న తోటి స్నేహిత కుటుంబాలకు చేయూతను అందించనందుకు తమకు సంతృప్తి ఇచ్చిందన్నారు.



## వరద బాధితులకు నిత్యవసర సరుకుల పంపిణీ

**-జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్**

మరిపెడ, సెప్టెంబర్5, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని ఉల్లెపల్లి వరద బాధితులకు గురువారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ బాధితులకు నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ముంపు బాధిత కుటుంబాలకు మరిపెడ పోలీసుల సహకారం అభినందనీయం అన్నారు. బాధిత కుటుంబాలు దైర్యంగా ఉండాలన్నారు. ముంపు గ్రామాల బాధిత కుటుంబాల ఇబ్బందులను గమనించిన మరిపెడ పోలీసులు కొంతమంది దాతల సహకారంతో లక్ష విలువచేసే నిత్యవసర సరుకుల పంపిణీకి శ్రీకారం చుట్టడం అభినందనీయం అన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్‌రెడ్డి, సిఐ రాజ్‌కుమార్, ఎస్సైలు సతీష్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నవసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

మరిపెడ, సెప్టెంబర్5, ప్రభాతవార్త



నవసమాజ నిర్మాతలు ఉపాధ్యాయులేనని మరిపెడ జెడ్పిహెచ్‌ఎస్ ఇంచార్జ ప్రధానోపా ద్యాయులు బయగాని రాంమోహన్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పాఠశాలలో గురుపూజోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైందని, అంకితభావంతో పనిచేసే ఉపాధ్యాయులను సమాజం గుర్తిస్తుందన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా విన్ మోటార్స్ మారుతికారు షోరూం వారు ఇంచార్జ ప్రధానోపాధ్యాయులు రాంమోహన్, సీనియర్ ఉపాధ్యాయులు జనార్ధనాచారిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవుల, శ్రీశైలం, నెహ్రూ, స్వప్న, ప్రకాష్, శౌరి, రమేష్‌రెడ్డి, లెనిన్, ప్రసాద్‌రావు, సారయ్య, జహెదా, సురేష్, బాబురావు, అనిత, రాజకుమారి, సుధ, మంజుశ్రీ, పద్మ, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పంటనష్టపోయిన రైతులను ఆదుకోవాలి

కురవి, సెప్టెంబర్5, ప్రభాతవార్త

గత వారం రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు రైతుల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని సిపియం మండల కార్యదర్శి కోటయ్య డిమాండ్ చేశారు. గురువారం నాయకులతో కలసి పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదల కారణంగా దెబ్బతిన్న పంటలను సర్వే చేసి నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ. 20వేలు అందజేయాలన్నారు. అనేక చెరువులకు గండ్లు పడడంతో రైతుల పొలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రైతులను ఆదుకోవాలని కోరారు. పిట్టల వెంకన్న, దర్గయ్య, మోహన్‌రావు, సత్యనారాయణ, ఉపేందర్, రాంబాబు పాల్గొన్నారు.

## వరద బాధితులకు విరాళాల సేకరణ

నెల్లికుదురు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆద్వర్యంలో మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు వరుదబారిన పడిన వరుదబాదితులకు ఆర్దిక సహాయాన్ని అందించడానికి మండల కేంద్రంలోని ప్రజల నుండి విరాళాలలను సేకరించినట్లు ఎన్‌ఎస్‌ఎస్ కార్యక్రమ నిర్వహాణ అధికారి మర్సకట్ల అనీల్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి మాట్లాడుతూ... ప్రకృతి వైపరీత్యాలో బాగంగా కురిసిన ఆకాల బారీ వర్షాలు మండలంలో కురిసన నేపద్యంలో వరదబారిన పడిన బాదితులకు అండగా నిలువాల్సిన బాద్యత మనఅందరికి ఉందన్నారు. వరద బాదితులకు చేస్తున్న సహాయ సకారాల్లో తమవంతు సహాయంగా ప్రజలు, స్వచ్ఛంధ సంస్థలు, యువకులు ముందుకు రావాలని పిలుపుచ్చారు. విరాళాల సేకరణ కార్యక్రమంలో అద్యాపకులు పెద్దూరి వెంకటేశ్వర్లు, భూక్య నాగేశ్వర్‌రావు, లాడే మహేందర్, బంటు కవిరాజ్, దూపటి శ్రీనివాస్, టి. వి రఘురాం, కందికొండ బాబు, కక్కెర్ల రాంమూర్తి, కూన సతీష్, దేశెట్టి యాకన్న, ప్రదీఫ్ అద్యాపకేతరులు కెక్కెర్ల లక్ష్మన్, భోనగిరి గౌరీశంకర్ ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## సివిల్‌సప్లై అధికారుల ఆకస్మీక తనిఖీ

ఇనుగుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని రేషన్‌షాపులపై గురువారం టాస్కుఫోర్సు అధికారులు ఆకస్మీక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో బాగంగా అధికారులు రేషన్ బియ్యం నాణ్యతను, బియ్యం భస్తాలను, భస్తాలను రవణా చేసిన మిల్లర్ల లేబుల్స్‌ను, బియ్యం నాణ్యతన పరిశీలించి శాంపిల్స్ సేకరించి క్వాలిటీ చెకింగ్‌కోసం తీసుకెళ్ళారు. ఈ కార్యక్రమంలో సివిల్‌సప్లై డిఎం కృష్ణవేణి, టాస్కుఫోర్సు అధికారి సాయి, చంద్రప్రసాద్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# అమ్మకానికి గణపయ్యలు-సిద్ధమవుతున్న మండపాలు

## రేపటి నుండి ప్రారంభం కానున్న గణపతి ఉత్సవాలు

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

ఈరోజు తెల్లవారితే ఏ ఊరు, ఏ వాడ చూసినా గణపతి పప్పా మోరియా...బొజ్జ గణపయ్యకు జై అనే నామ జపమే వినపడుతుంది. ప్రతి సంవత్సరం గణపతి నవరాత్రి ఉత్సవాలను గ్రామగ్రామాన ఉత్సాహంగా జరుపుకునే తంతు ప్రారంభం కానుంది. తమకు నచ్చిన రూపంలో ఉన్న గణపయ్యల విగ్రహాలను తెచ్చి పెట్టి నిత్య పూజలు చేసేందుకు నిర్వాహకులు మండపాలు కూడా సిద్ధం చేస్తున్నారు. చిన్న పిల్లలు మొదలు, యువకులు, ఇతర ఔత్సాహికులు తమ ఊరిలో, తమ వాడలో గణపతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు పోటీ పడుతున్నారు. నిర్వహణ ఖర్చుల కొరకు విరాళాలు సేకరిస్తున్నారు. అయితే ఈ సారి ఇటీవల కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తొలుత కొంత నిరుత్సాహం ఏర్పడినప్పటికీ గురువారం వాతావరణం కాస్త అనువుగా మారడంతో గణపతి విగ్రహాల కొనుగోళ్లు, మండపాల నిర్మాణాల దిశగా నిర్వాహకులు అడుగులు వేస్తున్నారు. ప్రతి సంవత్సరం భాద్రపద శుద్ధ చవితి రోజు వినాయకచవితి పండుగ సందర్భంగా ఇంటింటా వేడుకలు జరుపుకోవడమే కాకుండా అదేరోజు వాడవాడన గణపయ్య విగ్రహాలు పెట్టి ఉత్సవాలు నిర్వహించే విషయం తెలిసిందే. కాగా ఈ సంవత్సరం వినాకచవితి పర్వదినం ఈనెల 7న ఉండగా ఉత్సవాల నిర్వహణకు భక్తులు సిద్ధమవుతున్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు కొంతమంది గణపతి విగ్రహాలను బయటి పట్టణ ప్రాంతాల నుండి తెస్తుండగా గూడూరులో కూడా గణపయ్య విగ్రహాలను విక్రయాలకు సిద్ధంగా ఉంచారు. చిన్న విగ్రహం నుండి భారీ విగ్రహం వరకు విక్రయించేందుకు



దుకాణదారులు సిద్ధమయ్యారు. గణపతి మండపాల ఏర్పాటుకు పోలీసుల నుండి ముందస్తు అనుమతి కొరకు ఆన్‌లైన్ ద్వారా ధరఖాస్తులు చేసుకోవాలని కొద్ది రోజుల ముందు నుండే పోలీసులు చెపుతూవస్తున్నారు. వెబ్‌సైట్ లింక్‌ను కూడా సోషల్ మీడియా ద్వారా తెలియజేసే ప్రయత్నం చేసారు. గూడూరు మండలానికి సంబంధించి గురువారం రాత్రి వరకు ఇంకా మండపాల ఏర్పాటుకు ఆన్‌లైన్ ధరఖాస్తులు అందలేదని తెలిసింది. మండలంలో 39 గ్రామపంచాయతీల పరిధిలో పలు ఆవాసప్రాంతాలు, తండాలు ఉండగా ప్రతి యేటా 120 నుండి 140 విగ్రహాల వరకు ఏర్పాటు చేసి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు పోలీసుల లెక్కలు చెపుతున్నాయి. అయితే ఈసారి కూడా అదే స్థాయిలో మండలంలోని వివిధ గ్రామాలు, ఆవాస ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసే అవకాశం ఉండొచ్చని భావిస్తున్నారు. మొత్తానికి ఈనెల 7న వినాయకచవితి పండుగ సందర్భంగా గణపతి ఉత్సవాలను ప్రారంభం కానుండగా గ్రామాలలో సందడి నెలకొననుంది. ఉత్సవాలను కొంతమంది 3 రోజులు, మరికొందరు 5రోజులు, 9 రోజుల వరకు నిర్వహించి ఆయా గ్రామాల శివారుల్లోని చెరువులు, వాగుల్లో గణపతి విగ్రహాలను నిమజ్జనం చేస్తారు.




## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణమాస వేడుకలు

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



పోషణ మాసోత్సవంలో భాగంగా మండలంలోని గూడూరు, బ్రాహ్మణపల్లి గ్రామపంచాయతీల పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో గురువారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో పోషణ మాస నిర్వహణ ఆవశ్యకత గురించి వివరించారు. పోషకాహార ప్రాధాన్యత, స్థానికంగా సహజసిద్ధంగా లభించే పోషకపదార్థాల వినియోగం గురించి అవగాహన కలిగించారు. కార్యక్రమాల్లో భాగంగా అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని గర్భిణీలకు శ్రీమంతాల వేడుక నిర్వహించారు. కార్యక్రమంలో ఎసిడిపిఓ విజయలక్ష్మి, సూపర్‌వైజర్ కళావతి, పోషణ్‌అభియాన్ కోఆర్డినేటర్ చైతన్య, అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు

# పారిశుద్ధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ పనుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పరిషత్ ప్రత్యేకాధికారులు విజయనిర్మల, శ్రీనివాసరావులు కోరారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో గురువారం పంచాయతి కార్యదర్శులుతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో వారు పలు సూచనలు చేసారు. వాస్తవానికి జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోతు హుసేన్‌నాయక్ తన పర్యటనలో భాగంగా వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించేందుకు గాను ఈ సమావేశం ఏర్పాటు చేయగా ఆయన రాకపోవడంతో ప్రత్యేకాధికారులతో పాటు డిఎల్‌పిఓ కనకదుర్గ పంచాయతి కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. వర్షాల కారణంగా గ్రామాలలో అంటువ్యాధులు ప్రబలే ప్రమాదముందని దీనిని నివారించడానికి పారిశుద్ధ్య నిర్వహణే ప్రధానమన్నారు. అదేవిధంగా త్రాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపట్టాలని, ఓహెచ్ఎస్ఆర్‌ల క్లోరినేషన్ పట్ల నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని



కోరారు. అనంతరం అధికారులు గొల్లగూడెం ప్రాంతాన్ని సందర్శించి అక్కడ పంచాయతి సిబ్బంది చేస్తున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. అదే ఆవాసప్రాంతంలో నిర్వహిస్తున్న ఎస్టీ బాలికల వసతిగృహాన్ని కూడా అధికారులు సందర్శించి అక్కడి పరిస్థితులను పరిశీలించారు. బాలికలతో మాట్లాడి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆహార పదార్థాలను వేడిగా అందించాలని, వ్యక్తిగత, పరసరాల పరిశుభ్రత పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి తహసీల్దార్ కోమల, ఎంపిడిఓ వీరస్వామి, ఎంపిఓ సత్యనారాయణ పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



మండలంలోని అయోధ్యాపురం హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న లక్షపతి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. ఈమేరకు గురువారం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపి బలరాంనాయక్, కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, డిఇఓ రాజేశ్వర్‌ల చేతుల మీదుగా ప్రశంసాపత్రం, మెమెంటో అందజేసి శాలువాతో సనా్మనించారు. కాగా పాఠశాల హెచ్ఎం రవికుమారతో పాటు ఉపాధ్యాయబృందం లక్షపతిని అభినందించారు.

## ఉప్పరపల్లిలో సర్వేపల్లి జయంతి

*కేసముద్రం, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని ఉప్పరపల్లిలోని లాల్‌బహదూర్ పాఠశాలలో భారత మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ దాంగయ్య సర్వేపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సర్వేపల్లి ఉపాధ్యాయ లోకానికే వన్నె తెచ్చిన మహనీయుడని ఆయన కొనియాడారు. అందుకే ఆయన జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్, శారద, సరిత, శాంత, జ్యోతి, కల్పన, స్పందన పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన బెజ్జం

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

మండలంలోని పొనుగోడు గ్రామానికి చెందిన మాలమహానాడు జిల్లా కార్యదర్శి బెజ్జం రమేష్ గురువారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సమక్షంలో పార్టీలో చేరగా ఆయన గులాబీ కండువా కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. గతంలో బిఆర్ఎస్‌లోనే కొనసాగిన రమేష్ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్‌లో చేరాడు. మళ్లీ ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

## ఎజెన్సీ మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*గూడూరు, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*



కొద్దిరోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ఎజెన్సీలోని గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గూడూరు సిఐ బాబురావు కోరారు. ఇప్పటికే కురిసిన వర్షాల కారణంగా ఇళ్ల గోడలు నాని ఉండడం వల్ల అవి కూలే ప్రమాదం పొంచి ఉంటుందని, ఇలాంటి ఇళ్లల్లో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల నుండి మనను మనం కాపాడుకోవాలంటే కొద్దిపాటి జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందన్నారు. వర్షాలు కురుస్తున్నప్పుడు అత్యవసరమైతే తప్ప ఇళ్లల్లో నుండి బయటకు రావద్దని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని, ప్రమాదకరంగా ప్రవహించే వాగులు దాటవద్దని కోరారు. గర్భిణీ స్త్రీలతో పాటు అత్యవసర వైద్య సహాయం అవసరం ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలన్నారు. ఇందుకు పోలీసుల సహకారం పొందవచ్చన్నారు. వర్షం పడుతున్నప్పుడు వాహనాలను వేగంగా నడపవద్దని, ఉధృతంగా ప్రవహించే వాగులు దాటించే ప్రయత్నం చేయవద్దని సూచించారు. ఏదైనా అత్యవసరం ఉంటే 100కు డయల్ చేసి పోలీసుల ద్వారా అవసరమైన సహాయం పొందవచ్చని సిఐ తెలిపారు.

## విద్యుత్ వినియోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక

*పాలకుర్తి, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త*

పాలకుర్తి మండల కేంద్రంలో విద్యుత్ సబ్ డివిజన్‌లో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్టు ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్ఫార్మర్లు మార్చడం, ఓల్టేజీ హెచ్చుతగ్గులు, పేరు మార్పు మొదలగు ఫిర్యాదులు మొత్తం 23 రాగా అందులో తక్షణమే 13 పరిష్కరించి, 10 ఫిర్యాదులు సంబంధిత అధికారులకు సిఫార్సు చేసినట్టు వినియోగదారుల లోకల్ కోర్టులో ఎన్‌వి.వేణుగోపాలచారి, చైర్మన్ కె.రమే, ఆర్‌వరదాస్, ఎన్.నరేందర్, ఎన్పీడిసిఎల్ జిల్లా విద్యుత్ అధికారి టి.వేణుమాధవ్, ఎస్ఏఓ ఎస్.జయరాజు, ఘన్‌పూర్ డిఇఇ గడ్డం గణేష్, పాలకుర్తి ఏడిఈ బాలగంగాధర్ తిలక్, ఏఈలు రణదీర్, సత్తయ్య, రాములు, ఏఓ ఐలయ్య, సబ్ ఇంజనీర్లు రామకృష్ణ, రాకేష్, నిఖిల్, వీర్య నాయక్, మహేందర్ రెడ్డి, రమేష్, రంజిత్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి వేడుకలు

### ప్రిన్సిపల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించా... జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

### విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం.

ములుగు జిల్లా, ప్రభాతవార్త :

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, పాఠాలు బోధించడంతోపాటు మార్గదర్శకంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన గురుపూజోత్సవం కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అదనపు కలెక్టర్ రెవిన్యూ సిహెచ్ మహేందర్ జి అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జి సంపత్‌రావులతో కలిసి సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ అవార్డు తీసుకుంటున్న ఉపాధ్యాయులకు జిల్లాలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల అందరిని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అభినందించారు. విద్యార్థుల జీవితాలలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, వారికి పాఠాలు బోధించడంతో పాటు మార్గదర్శంగా ఉంటూ వారిలో స్ఫూర్తిని నింపాలని అన్నారు. విద్యార్థులకు మంచి బోధన చేయడంతో పాటు విషయ పరిజ్ఞానం నేర్పించడం ద్వారా విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించి మరో పదిమందికి సహాయం చేస్తారని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల విషయంలో సత్ప్రవర్తనతో ఉండాలని విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఓపికతో మంచి విషయాలను నేర్పించాలని విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయులు రియల్ హీరోగా నిలిచిపోతారని, అదేవిధంగా విద్యార్థులు కూడా గొప్ప స్థాయికి ఎదిగితే తల్లిదండ్రుల కంటే ఎక్కువగా ఉపాధ్యాయులు సంతోషిస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ తన విద్యాభ్యాసంలో తమ ఉపాధ్యాయులతో ఉన్న సన్నిహిత్యాన్ని వారు నింపిన స్ఫూర్తిని, ఉపాధ్యాయులను గుర్తుచేసుకొని సంతోషించారు. తాను కూడా ఒక మధ్యతరగతి కుటుంబం నుంచి వచ్చానని తాను చదువుకున్న పాఠశాల ప్రిన్సిపాల్ అందించిన స్ఫూర్తితో ఐఏఎస్ సాధించానని విద్యార్థులకు సూచించారు. మారుమూల ప్రాంతాల్లో విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని సన్మానించడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. ఉపాధ్యాయ అవార్డు వచ్చిన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలని అన్నారు. అనంతరం జిల్లాలో ఉత్తమ సేవలు అందించినటువంటి జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారంనకు ఎంపికైన 15 మంది ఉపాధ్యాయులకు శాలువా, పూలమాలలతో సత్కరించి సర్టిఫికెట్లను కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని, మండల విద్యాశాఖ అధికారులు, కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, వివిధ ఉపాధ్యాయ సంఘాల సభ్యులు, టీచర్లు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.





## ఆర్గానిక్ సాగు ద్వారా అధిక దిగుబడులు



త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి

కేసముద్రం, ప్రభాతవార్త

ఆర్గానిక్ పంటల సాగు ద్వారా రైతులు అధిక దిగుబడులు పొందవచ్చని త్రిపుర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి అన్నారు. మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామంలో అభినవ్‌రెడ్డి ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో అక్కడి స్వయంసహాయక సంఘాలు చేపట్టిన సేంద్రీయ వ్యవసాయ సాగును పరిశీలించడానికి విచ్చేసిన గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామానికి విచ్చేసిన ఇంద్రసేనారెడ్డిని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్‌లు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత ఆయన సమావేశంలో మాట్లాడుతూ సేంద్రీయ ఎరువుల వాడకం ద్వారా పండించిన పంటలను ఆహారంగా తీసుకుంటే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రధానమంత్రి డ్రోన్ పథకం ద్వారా వీలైన పద్ధతిలో వ్యవసాయం చేసుకోవడానికి డ్రోన్ పరికరాలను తీసుకొచ్చారన్నారు. ప్రధాని నరేంద్రమోడీ సేంద్రీయ వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత నిస్తున్నారన్నారు. వెనకటి తరం రైతులు కేవలం పశువు పేడతోనే పంటలు పండించేవారని, ఎలాంటి చెడు రసాయనాలను వాడేవారు కాదని అన్నారు. ఇప్పుడు వ్యవసాయంలో అనేక రకాల క్రిమిసంహారక మందులను వాడుతున్నారని, ఆ పంటలను తినడం వల్ల మధుమేహం, రక్తపోటు లాంటి అనేక వ్యాధులు కొనితెచ్చుకుంటున్నామని అన్నారు. త్రిపురతో పాటు పలు రాష్ట్రాల్లో ఆర్గానిక్ పంటలకు ఇప్పుడు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. ప్రతి రైతు సేంద్రీయ విధానంలోనే వ్యవసాయం చేసి ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా కేసముద్రంకు చెందిన సీనియర్ జర్నలిస్టు వేల్పుల రాజమల్లుయాదవ్‌ను గవర్నర్ ఇంద్రసేనారెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, అడిషనల్ కలెక్టర్ డేవిడ్, ఆర్డీఓ అలివేలు, తహసీల్దార్ దామోదర్, జైపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## నర్సంపేట బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్‌లో సీట్ల సంఖ్య పెంచాలి



ఏబీసీడబ్ల్యూవో శంకరయ్యకి వినతి

నర్సంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

నర్సంపేట బీసీ గర్ల్స్ కళాశాల హాస్టల్‌లో సీట్ల సంఖ్యను పెంచాలని ఏబీసీ డబ్ల్యూవో శంకరయ్యకి ఏబీఎస్ఎఫ్ నాయకులు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి నర్సంపేట పట్టణంలోని ఇంజనీరింగ్ కళాశాలలో చాలా మంది బీసీ విద్యార్థులు బిటెక్, బీఫార్మసీ, డిగ్రీ, పీజీ, విద్యను అభ్యసించేందుకు నర్సంపేట పట్టణ కేంద్రంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ పొందిన విద్యార్థినిలకు నర్సంపేట బీసీ కళాశాల హాస్టల్లో అడ్మిషన్ లేకపోవడంతో విద్యార్థినీలు నిరాశకు గురవుతూ విద్యను మధ్యలో ఆపివేసే పరిస్థితి నెలకొందని అన్నారు. ఇట్టి విషయంలో సంబంధిత బీసీ సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే స్పందించి నర్సంపేట బీసీ కళాశాల హాస్టల్‌లో సీట్ల సంఖ్య పెంచి అర్హులైన బీసీ విద్యార్థులకు విద్య అవకాశాలు కల్పించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, జశ్వంత్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలి

### మిషన్ భగీరథ, ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ



భూపాలపల్లి, సెప్టెంబర్05, ప్రభాతవార్త

జిల్లాలో మంచినీటి సమస్య రాకుండా చర్యలు చేపట్టాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మిషన్ భగీరథ, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం చిట్యాల కమ్యూనిటి ఆరోగ్య కేంద్రంలో మంచినీటి సరఫరా గురించి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, మండల ప్రత్యేకాధికారి, మిషన్ భగీరథ, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ కాలంలో నీళ్లు కలుషితం వల్ల వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందని నిరంతరాయంగా మంచినీటి పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మంచినీటి నాణ్యత పరిశీలనకు క్లోరోస్కోప్ మంచినీటి పరీక్షలు నిర్వహించాలని, జిల్లాలోని 425 ఆవాసాలకు మంచినీటి సరఫరా జరుగుతుందని, మంచినీటి సమస్య రాకుండా చూడాలన్నారు. పలిమెల, మహాముత్తారం గ్రామాల్లో మంచినీటి సరఫరా గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మంచినీటి సర్వే ప్రకారం ప్రతిరోజు నీటి సరఫరా చేయాలని సూచించారు.

## ప్రభుత్వ వైద్య సేవలను విస్తృత పరచాలి..

### -జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### -చిట్యాల సివిల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ



చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని సివిల్ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఆసుపత్రిలో రోగుల నమోదును కొలుకొని ఆసుపత్రి అంతా కలియతిరిగి వైద్య సేవలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించాలని ఆదేశించారు. జనరల్ వార్డుతో పాటు, ప్రసూతి వార్డులను పర్యవేక్షించి ఆసుపత్రి సేవలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు అందుబాటులో ఉంచేందుకు కృషి చేస్తుందని తెలిపారు. రోగులకు కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందించేందుకు అన్ని రకాల చర్యలు చేపడుతుందని పేర్కొన్నారు. వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించేందుకు చర్యలు తీసుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఆసుపత్రిలో శానిటేషన్ పనులను పర్యవేక్షించిన కలెక్టర్ రాహుల్ శర్మ సంతృప్తిని వ్యక్తం చేశారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో ప్రధానంగా డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలపై రోగులకు అవగాహన కల్పించి, వైద్య సేవలను అందించాలని కోరారు. చి

ఆసుపత్రిలో మరింత వైద్య సేవలు అందించేందుకు సౌకర్యాలను మెరుగుపరచాలని పలువురు రోగులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ ఆసుపత్రిలో వైద్యుల కొరత, స్కానింగ్ లాంటి మిషనరీలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. విష జ్వరాలు ప్రబలే గ్రామాలను ట్యాగ్ చేసి ఇంటింటా సర్వేలను చేపట్టాలని కోరారు. మూడు షిఫ్టుల్లో వైద్యులు పనిచేసే విధంగా షెడ్యూల్ తయారు చేయాలని కోరారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నీరు కలుషితమై అనేక వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున డయేరియా, కలరా, విషజ్వరాలపై రోగులకు అవగాహన కల్పించాలని కోరారు. అత్యవసర సేవలు మినహా రోగులను ఇతర ఆసుపత్రులకు రెఫర్ చేయరాదని తెలిపారు. కలెక్టర్ వెంట జడ్పీ సిఈఓ విజయలక్ష్మి, ఎంపిడిఒ రామకృష్ణ, ఆర్ఐ రాజు, డాక్టర్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి రవికుమార్, వైద్య సిబ్బంది ఉన్నారు.

# అపర భగీరథుడు ఎమ్మెల్యే సత్తన్న..!!

**-125చెరువులకు మరమ్మత్తులు..**

**-రైతన్నల హర్షం..ప్రభుత్వ పనితీరుపై అభినందనలు**

**-అధికారులపై ఎమ్మెల్యే ప్రశంసల జల్లు**

**-నిండుకుండల్లా చెరువులు..**

**-ఆయకట్టు రైతుల్లో ఆనందోత్సవాలు**

చిట్యాల, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త

జిల్లాలో గతేడాది కురిసన భారీ వర్షాలకు నియోజకవర్గ వ్యాప్తంగా 129చెరువులు గండ్లు పడి తెగిపోయాయి. నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా భారీ నష్టం సంభవించింది. వర్షాకాలం అనంతరం యాసంగి పంటలను సాగుచేసుకొని పొట్ట పోసుకునే రైతులకు దిక్కుతోచని పరిస్థితిలో కొట్టుమిట్టాడారు. అప్పటి ప్రభుత్వం పరిస్థితిని అంచనా వేయడం గానీ, మరమ్మతులు చేయకుండా వదిలేసింది. నియోజవర్గంలోని పరిస్థితిని ఆకలింపు చేసుకున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రైతుల పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో భగీరథ ప్రయత్నం చేసి సఫలమయ్యారు. వర్షాకాలం ముంచుకొస్తున్నప్పటికీ అపర భగీరథునిగా,



తెగిపోయినా చెరువులకు, ఎస్సారెస్పీ కాలువలకు నిధులు తీసుకురావడంలో అగ్రస్థానంలో నిలిచారు. 129తెగిపోయిన చెరువులకు సుమారు 18కోట్ల నిధులను ప్రభుత్వాన్ని ఒప్పించి మంజూరు చేయడంలో సఫలీకృతమయ్యారు. ఇప్పటివరకు బాగానే ఉన్నా పనులు విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న ఎమ్మెల్యే టెండర్ల అనంతరం గుత్తేదారులను పురమాయించి అనతికాలంలోనే తెగిన చెరువులకు మరమ్మత్తు పనులు చేపట్టి పూర్తి చేయించారు. ప్రస్తుతం చెరువుల పరిస్థితి వర్షాలతో నిండి నిండుకుండల్లా దర్శనమిస్తున్నాయి. దీంతో ఆయకట్టు రైతుల ముఖాల్లో ఆనందం వెల్లువిరుస్తోంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తెగిన చెరువులపై ప్రత్యేక దృష్టి సారించకపోతే తమ పంట పొలాలు బీడుల్లా మారేవని, చెరువుల మరమ్మతులపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు రైతులు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తున్నారు. వర్షాకాలం పంటలు పడితేనే తమ కుటుంబాలు గడుస్తాయని, చెరువుల మరమ్మతు కోసం కృషి ఎమ్మెల్యేకు రైతులంతా రుణపడి ఉంటామని చేతులెత్తి నమస్కరిస్తున్నారు. శివుడి తలపై ఉన్న గంగను భూమిపైకి తీసుకురావడానికి భగీరథుడు కాలు బొటన వేలుపై నిలబడి ఘోరమైన తపస్సు చేసి గంగను నేలపైకి తీసుకువచ్చాడని చరిత్రలో ఉంది. అదే తరహాలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ఆకలింపు చేసుకుని, తెగిన చెరువులకు మరమ్మత్తులు చేపట్టి రైతుల కష్టాలను తీర్చిన అపర భగీరథుడు ఎమ్మెల్యే సత్తన్న అని రైతులు వేనోళ్ల పొగుడుతున్నారు.

**-ఇది ముమ్మాటికీ భగీరథ ప్రయత్నమే..**

**-కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి : మధువంశీ కృష్ణ**

నియోజకవర్గంలో సుమారు 130చెరువులు భారీ వర్షాల కారణంగా తెగిపోయి బీడుల్లా మారిపోయాయని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవతో నేడు సాగునీటితో నిండుకుండల్లా మారాయని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముకిరాల మధువంశీ కృష్ణ అన్నారు. ఇది ముమ్మాటికీ భగీరథ ప్రయత్నమేనని తెలిపారు. గత ప్రభుత్వం తెగిన చెరువులకు మరమ్మత్తులు చేయకుండా మొద్దు నిద్రలో కూడుకుపోయారని ఆరోపించారు. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రత్యేక చొరవ మూలంగానే నేడు మత్తళ్లతో నిండిన చెరువులను చూసి ఆయకట్టు రైతులు ఆనందోత్సవాల్లో తేలియాడుతున్నారని తెలిపారు. భగీరథ ప్రయత్నంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విజయం సాధించారని కొనియాడారు.

## భారీ వర్షానికి పెంకుటిల్లు నేలమట్టం

శాయంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పెంకుటిల్లు నెల మట్టమైన ఘటన శాయంపేట మండలం సూర్యనాయక్‌తండ గ్రామంలో చోటుచేసుకుంది. బాధితుడు జరుపుల బాలు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తమ పెంకుటిల్లు పూర్తిగా నేలమట్టం అయిందని తెలిపారు. కూలిపోయే సమయానికి ఇల్లులో ఎవరు లేకపోవంతో ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదని చెప్పారు. ఇంట్లో ఉండే నిత్యవసర సరుకులు, దుస్తులు, విలువైన వస్తువులు వర్షానికి నష్టం వాటిల్లిందని వాపోయారు. తమకు ఉండడానికి ఇల్లు లేదని, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, మండల అధికారులు తమ కూలిపోయిన ఇళ్లను పరిశీలించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు.

## పురుగుల మందులు పిచికారిలో జాగ్రత్తలు పాటించాలి

**-ప్రజ్వల్ క్షేత్ర సిబ్బంది పల్నాటి రాంబాబు**

శాయంపేట, సెప్టెంబర్ 5, ప్రభాతవార్త



రైతులందరు పిచికారి సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పల్నాటి రాంబాబు అన్నారు. శాయంపేట మండలం ఆరెపల్లి గ్రామంలో ప్రజ్వల్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో అమలుపరుస్తున్న హెచ్ఎం ప్రాజెక్టులో భాగంగా రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ పంటల్లో రైతులకు వాడుతున్నటువంటి పురుగు మందు పిచికారిలో సమయాల్లో తప్పనిసరిగా పిపిఈలను శరీరాన్ని కప్పి ఉంచే విధంగా హెల్మెట్, కంటి అద్దాలు, మాస్క్, గ్లౌసులు, రైతులు ధరించాలని అన్నారు. పురుగు మందు అవశేషాలు శరీరం మీద పడి అనేక చర్మవ్యాదులు వస్తున్నాయని కావున ప్రతి రైతు కచ్చితంగా పిచికారి సమయంలో పిపీలను ధరించి పిచికారి చేయాలని వివరించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి క్షేత్రాలలో పత్తి మొక్కలకి శ్వాసప్రక్రియ ఆడక పత్తికి ఎర్రబడం ఎండు తెగులు వచ్చే అవకాశం ఉంటుందని, రైతులందరు తగు జాగ్రత్తలు పాటిస్తూ పత్తి పంటలు నిల్వ ఉనన నీటిని వెళ్లే విధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. ఈశ్వాసక్రియ 19, 19, 19 ఎన్‌పికె మందు పిచికారి చేయడం వల్ల పత్తిలో ఈ యొక్క తెగుళ్లను నివారించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు రైతులు గుండారపు బుచ్చిరెడ్డి, గుండారపు మహేందర్‌రెడ్డి, వడాల ఆగిరెడ్డి, లక్ష్మరెడ్డి, చెరువు గోపాల్‌రెడ్డి, దామరకొండ నర్సింహస్వామి, ఏద్దె నాగేశ్వరరావు, రాజేందర్‌లు పాల్గొన్నారు.

## సింగరేణి జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూకు సన్మానం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో గురువారం కొత్తగూడెం రీజియన్ జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూ పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా కేసీహెచ్‌పీని సందర్శించి ధర్డ్‌పార్టీ శాంప్లింగ్, సీఎస్‌పీలో పోర్టా క్యాబిన్స్‌లను పరిశీలించారు. అనంతరం ఏరియా జీఎం దుర్గం రామచందర్ ఆధ్వర్యంలో జీఎం(క్వాలిటీ) సుశాంతసాహూను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్వోటూ జీఎం డి.శ్యాంసుందర్, ఏరియా ఇంజనీరు శ్రీనివాస్, డీజీఎం(ఐఈడీ) వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, డీజీఎం(క్వాలిటీ) వెంగలరావు, డీజీఎం(పర్చేజ్) శ్రీనివాసమూర్తి, సర్వే ఆఫీసర్ శైలేంద్రకుమార్, పర్యావరణ అధికారి శ్రీనివాసరావు, ఎస్టేట్ అధికారి బాబుల్‌రాజు, ఐటీ ప్రోగ్రామర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

అశ్వాపురం, సెప్టెంబర్05, ప్రభాతవార్త.

బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు,పినపాక మాజీ శాసనసభ్యులు రేగా కాంతారావు బుధవారం వరద ముంపు ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించిన తుమ్మలచెరువుకు చెందిన తాటి ప్రసాద్ కుటుంబసభ్యులను పరామర్శించి మృతుని దశదిన కర్మలకు ఆర్థికసాయం అందజేశారు.వరదప్రవాహంలో కొట్టుకుపోయిన వెంకటాపురంకు చెందిన కల్లూరి నీలమయ్య,తాటి ఆదెమ్మ కుటుంబసభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యం కల్పించి ఆర్థికసాయం అందజేశారు.గొందిగూడెం పంచాయతీలోని ఇసుకవాగు వరదలో కొట్టుకుపోయిన ఆటోల యజమానులతో మాట్లాడి మనోధైర్యం కల్పించారు.ఇసుకవాగు బ్రిడ్జిని సందర్శించి అర్ధాంతరంగా ఆగిన పనులను పరిశీలించారు.భారీవర్షాలు కురిసినప్పుడు మారుమూల ఆదివాసీ ప్రజలకు ఇబ్బందులు కలుగకూడదనే తాను ఇసుకవాగు,లోతువాగులకు వంతెనలు మంజూరు చేయించానని ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో పనులు అర్ధాంతరంగా ఆగినట్లు తెలిపారు.ప్రభుత్వం తక్షణం స్పందించి నిధులు మంజూరుచేసి వంతెనల నిర్మాణాలు పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కోడి అమరేందర్,ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి,మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి,సీనియర్ నాయకులు జాలె రామకృష్ణారెడ్డి,సూదిరెడ్డి గోపిరెడ్డి,మేడవరపు సుధీర్,భూక్యా చందూలాల్,మాజీ సర్పంచులు బండ్ల సంధ్యారాణి,మడకం సాధు, పాల్గొన్నారు.

## సింగరేణి ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలి

**- మణుగూరు ఏరియా డీవైసీఎంవోకు సామాజిక కార్యకర్త బాబూరావు వినతి**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఆస్పత్రిలో మెరుగైన వైద్యసేవలు అందజేయాలని, సింగరేణి కార్మికుడు సూరపాక శ్రీనివాసరావు మృతిపై విచారణ జరిపించాలని కోరుతూ మణుగూరుకు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబూరావు గురువారం ఏరియా సింగరేణి ఆస్పత్రి డీవైసీఎంవో మేరీకుమారికి వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా సింగరేణి ప్రధాన ఆస్పత్రి అదనపు ముఖ్యవైద్యాధికారిని ఎం.ఉపాకు కూడా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

## సింగరేణి హైస్కూలులో గురుపూజోత్సవం

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీకాలనీ సింగరేణి హైస్కూలులో గురు వారం గురుపూ జోత్స వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏరియా జీఎం దుర్గం రామచందర్ విచ్చేసి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, ప్రధానోపాధ్యాయురాలు స్వరూపారాణి, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




## ఐటీఐలో స్పాట్ అడ్మిషన్లకు ధరఖాస్తుల ఆహ్వానం

**- మణుగూరు ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్**

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 5 :

జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐల్లో స్పాట్ అడ్మిషన్ల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మణుగూరు ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్, జిల్లా కన్వీనర్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన గురువారం తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 5 నుంచి 20వ తేదీ వరకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్ సివిల్, డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ కోర్సుల్లో సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. గతంలో ధరఖాస్తు చేసుకొని సీటు రానివారు ఆన్‌లైన్‌లో ఆప్షన్ పెట్టుకోవాలన్నారు. ఇప్పటివరకు ధరఖాస్తు చేసుకోని వారు కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత ఆసక్తి కల్గిన విద్యార్థులు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ నెల 11 నుంచి చేరవలిసిన ఐటీఐకి వెళ్లి సీటు పొందాలన్నారు. ఈ చివరి అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.